ANN తెలుగు

Follow: @ANNTELUGU

13-11-2025

# మహా పత్రిక

గురువారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 325 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## అక్కినేని అమలతో..

### ఎఎన్ఎన్-మహా ప్రతినిధి నర్సయ్యతాత సరదా సంభాషణ

**హైదరాబాద్, మహా:** ఎఎన్ఎన్ తెలుగు మహా పత్రిక ప్రతినిధి నర్సయ్య తాతతో అక్కినేని అమల సరదాగా సంభాషించారు. హైదరాబాద్ లో ఓ ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన అమల నర్సయ్యతాతను చూసి దగ్గరకు వచ్చిన అమల గొంగడి బాగుందంటూ సరదాగా సంబాషించారు. మాటతీరు బాగుందని, కార్యక్రమం బాగుందని అభినందించారు. గతంలో నాగార్జున హోస్ట్ చేసే బిగ్ బాస్ అగ్నిపరీక్ష వరకు వెళ్ళొచ్చిన నర్సయ్యతాతను ఇపుడు అమల స్వయంగా వచ్చి పలకరించింది. తెలంగాణ పల్లె వేషధారణను, కళలను గౌరవిస్తూ కొనసాగిస్తున్న నర్సయ్యతాతను, ప్రోత్సహిస్తున్న ఎఎన్ఎన్ ఛానల్ ను అభినందించింది. ప్రతిరోజు ఉదయం 8గంటలకు మార్నింగ్ న్యూస్ విత్ నర్సయ్యతాత, ప్రతిరోజు రాత్రి 8.30కు తగ్గేదెలే నర్సయ్యతాతతో రప్పారప్పా కార్యక్రమాలు నర్సయ్యతాత విజయవంతంగా కొనసాగిస్తున్నారు.

**టాప్ న్యూస్**

## అవన్నీ ఫేక్.. అలర్ట్‌గా ఉండండి

- బీహార్ ఎగ్జిట్ పోల్స్ పై అఖిలేష్
- మార్పుకే ప్రజల ఓటు



02

## క్షమించండి నాగార్జున గారూ..

- మంత్రి కొండా సురేఖ సంచలన ట్వీట్



02

## ఎందుకు వైరల్ అవుతుందో గానీ..

- 37 ఏళ్ళకు లక్.. ఇంటర్ నెట్ షేక్
- ట్రెండింగ్ లో గిరిజ ఓక్



02



## ఇది ఉగ్రదాడే.. దోషులను విడిచిపెట్టం

### కేంద్ర కేబినెట్ స్పష్టీకరణ

ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన మోదీ

వివరాలు 2లో

# మూడు పార్టీల్లో.. టెన్షన్




### ఎగ్జిట్ పోల్స్‌కు నాడి చిక్కిందా?

ఎగ్జిట్ పోల్స్ అనుకూలంగా ఉన్నా.. కాంగ్రెస్ లో టెన్షన్

గెలుస్తున్నాం కానీ.. ఇంత పోటీ లేకుండా చూసుకోవాల్సింది

బీఆర్ఎస్ లోనూ గెలుపు ధీమా..

చివర్లో ఇంకా పనిచేసి ఉండాల్సింది.. బాస్ వస్తే బాగుండేది

బీజేపీలో కొత్త టెన్షన్.. పాత ఓట్లు నిలుస్తాయా?

డిపాజిట్ గల్లంతైతే పరిణామాలేంటి? .. రేపే కౌంటింగ్

**హైదరాబాద్ -మహా:**

జూబ్లీహిల్స్ లో గెలిచేదెవరు? ఎగ్జిట్ పోల్స్ దాదాపుగా కాంగ్రెస్ గెలుపును సూచిస్తున్నా, ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా ఇంకా ఆశలు వదులుకోలేదు. గెలుపుపై ఇరుపార్టీల్లోనూ ధీమా వ్యక్తమవుతోంది. ఎగ్జిట్ పోల్స్ ఎగ్జాక్ట్ పోల్సేనా? నాడి నిజంగా చిక్కిందా? ట్రెండ్ ను ఫాలో అయిపోయారా? అన్నప్రశ్నలున్నాయి. శుక్రవారం కౌంటింగ్ జరగనుంది. ఓటింగ్ శాతం పెద్దగా పెరగకపోవడం ఓ టెన్షన్ ఉంది. పోలింగ్ సరళి, ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్ లో జోష్ నింపాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత వారం రోజుల పాటు పడ్డ శ్రమకు ఫలితం కనిపిస్తోంది. చివరి గంట దాకా ఎన్నికను పర్యవేక్షించడంతోనే సీఎం సక్సెస్ అయ్యారన్న విశ్లేషణలున్నాయి.

మిగతా 2లో

# నేను మంత్రి పదవి కోరలేదు

### పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తా.. జూబ్లీహిల్స్ లో భారీ మెజారిటీతో గెలుస్తాం

ఢిల్లీలో బాంబ్ బ్లాస్టింగ్ కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యం.. టీపీసీసీ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్



**హైదరాబాద్, మహా:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తాను చాలా సంతోషంగా ఉన్నానని, మంత్రి పదవి కావాలని తాను ఎక్కడ అడగడం లేదని కాంగ్రెస్ నేత మహేశ్ కుమార్ గౌడ్ వివరణ ఇచ్చారు. బుధవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'పార్టీలో నేను ఆర్గనైజేషన్ నుంచి వచ్చాను. పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తాను. నేను మంత్రి వర్గంలోకి వెళ్లాలని ఆరాటపడటం లేదు. నాకు సీఎంతో పాటు మంత్రివర్గం మొత్తం పూర్తిగా సహకారం అందిస్తున్నారు' అని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలుస్తుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేసారు. బీఆర్ఎస్ ఆరోపణలను తప్పు బట్టారు.

మిగతా 2లో

## బీహార్ పై మరో ఎగ్జిట్ పోల్

02



# మూడు పార్టీల్లో.. టెన్షన్

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ గెలిచినా.. ప్రచారంతీరు, చివర్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఒత్తిడికి గురైన విధానంపై నేతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఆరుమాసాల క్రితమే ఎన్నిక జరుగుతుందని తెలిసినా, చివరిదాకా ఒత్తిడి తెచ్చుకోవడంపై చర్చ జరుగుతోంది. ముందునుండే మరింత పకడ్బందీగా వ్యవహరించి ఉంటే చివరి దాకా పనిచేయాల్సిన అవసరం ఉండేది కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గేమ్ ఛేంజర్ గా వ్యవహరించారని, ఎంతో కష్టపడ్డారని, మంత్రులు, ఎమ్మెల్యేలు సొంత ఎన్నికలా చివర్లో పకడ్బందీగా గట్టిగా పనిచేయడంతో కాంగ్రెస్ గెలుపు ఖాయమైందని నేతలు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుత ట్రెండ్స్ ప్రకారం కనీసం 10వేలు.. ఆపైన మెజారిటీ రావొచ్చని నేతలకు ఫీడ్ బ్యాక్ అందుతోంది.

**గులాబీపార్టీలో టెన్షన్**

మిషన్ చాణక్య,. కేకే వంటి సర్వేలు బీఆర్ఎస్ గెలుస్తుందని చెబుతున్నాయి. ప్రచారం సమర్థవంతంగా చేసి చివరి నాలుగు రోజుల్లో దానిని ఆ స్థాయిలో నిలబెట్టలేకపోయామన్న చర్చ బీఆర్ఎస్ లో ఉంది. అభ్యర్థి విషయంలో గానీ, ఎదురయ్యే సవాళ్ళ విషయంలో గానీ, ప్రచార స్ట్రాటజీలో గానీ అధికారపార్టీకి తగ్గట్లు ముగింపు వ్యూహం ఇంకాస్త పకడ్బందీగా ఉంటే టెన్షన్ ఉండేది కాదని, అయినా ఎన్నిక కోసం బాగా పోరాడామని బీఆర్ఎస్ భావిస్తోంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రచారానికి రాకున్నా, కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అన్నీ తానై క్యాంపెయిన్ ను బాగా రన్ చేశారని నేతలు విశ్లేషిస్తున్నారు. తక్కువ మార్జిన్ తో అయినా తమ గెలుపు ఖాయమని నేతలు చెబుతున్నారు. కేసీఆర్ ప్రచారానికి వస్తే బాగుండేదని, గెలుపు పైగ్యారంటీ ఉండేదని నేతలు విశ్లేషిస్తున్నారు.




**కమలం పార్టీలో డిపాజిట్ టెన్షన్**

కమలం పార్టీకి ఈ రెండు పార్టీలకు మించి టెన్షన్ ఉంది. పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో పార్టీకి డిపాజిట్ గల్లంతైతే 8మంది ఎంపీలు, 8మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలతో పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ గౌరవం ఏమవుతుందన్న చర్చ క్యాడర్ లో ఉంది. అన్ని సర్వేలు 6 నుండి 8 శాతం సూచిస్తున్నాయి. ఇదే రిపీట్ అయితే తమ పరిస్థితి ఏంటని నేతలు ఆందోళన చెందుతున్నారు. 2023 కంటే ఓట్లు తగ్గితే.. నేతలకు కేంద్రపార్టీ నుండి అక్షింతలు తప్పవని, రానున్న రోజుల్లో రాష్ట్రపార్టీలో సంచలనాలు మార్పులు, చేర్పులు ఖాయమని అంచనా వేస్తున్నారు.

# అవన్నీ ఫేక్.. అలర్ట్‌గా ఉండండి

## బీహార్ ఎగ్జిట్ పోల్స్ పై అఖిలేష్

**లక్నో:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి వెలువడిన అన్ని ఎగ్జిట్ పోల్స్‌ను సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ తోసిపుచ్చారు. అవి అధికార పార్టీ రూపొందించిన కల్పిత సర్వేలని అభివర్ణించారు. మార్పును కోరుతూ ఎన్నికల్లో ఓటువేసిన ఓటర్లను ఆయన అభినందించారు. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడుపుతూ, యువతకు ఉద్యోగాలను సృష్టించే ప్రగతిశీల ప్రభుత్వం బీహార్‌లో త్వరలో ఏర్పడబోతోందని అఖిలేష్ పేర్కొన్నారు. అఖిలేష్ తన 'ఎక్స్' పోస్టులో బీహార్‌లోని ప్రతి ఓటరకు అభినందనలు తెలిపారు. ఉద్యోగాలను సృష్టించే కొత్త ప్రగతిశీల ప్రభుత్వం ఏర్పడుతుందంటూ, ముందస్తు అభినందనలు తెలిపారు. అధికార పార్టీ తప్పుదారి పట్టించే ఎగ్జిట్ పోల్స్‌ను రూపొందించిందని ఆయన విమర్శించారు. ఈ ఎగ్జిట్ పోల్స్‌ను నమ్మేవారు ఉత్తరప్రదేశ్ లోక్‌సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్‌ను పరిశీలించాలని అఖిలేష్ యాదవ్ సూచించారు.

# క్షమించండి నాగార్జున గారూ..

## మంత్రి కొండా సురేఖ సంచలన ట్వీట్

**హైదరాబాద్, మహా :** తెలంగాణ మంత్రి కొండా సురేఖ సంచలన ట్వీట్ చేశారు. అర్ధరాత్రి ఆమె నాగార్జున ఫ్యామిలీపై ట్వీట్ చేశారు. గతంలో తాను నాగార్జున, ఆయన ఫ్యామిలీపై చేసిన వ్యాఖ్యల పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. నాగార్జున ఫ్యామిలీని కించపరచాలన్న ఉద్దేశం తనకు ఎక్కడ లేదన్నారు. తన కామెంట్స్ పట్ల నాగార్జున ఫ్యామిలీ బాధపడి ఉంటే, అందుకు చింతిస్తున్నట్లుగా ఆమె తన ట్వీట్ లో పేర్కొన్నారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని కొండా సురేఖ ఈ సందర్భంగా వెల్లడించారు. అయితే మంగళవారం అర్ధరాత్రి దాటాక ఆమె ఈ ట్వీట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ పై విమర్శలు చేసే క్రమంలో మంత్రి కొండా సురేఖ అక్కినేని నాగార్జున కుటుంబంపై, నాగ చైతన్య, సమంత విడాకులపై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారానికి కారణమయ్యాయి. దీనిపై నాగార్జున కోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తున్నారు. కేసు కీలకదశకు చేరిన తరుణంలో నాగార్జునకు, నాగార్జున ఫ్యామిలీకి క్షమాపణలు చెప్పడం చర్చనీయాంశంగా మారింది.

# ఎందుకు వైరల్ అవుతుందో గానీ..

## 37 ఏళ్ళకు లక్.. ఇంటర్ నెట్ షేక్

### ట్రెండింగ్ లో గిరిజ ఓక్

**మహా:** గత మూడు నాలుగు రోజుల నుంచి ఓ నటి ఫొటో సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది. దానికి కారణం ఓ ఇంటర్వ్యూ. అలా అని ఆమె గ్లామరస్ హీరోయిన్ కాదు, ఇంటర్వ్యూలోనూ వివాదాస్పద వ్యాఖ్యలు కూడా ఏం చేయలేదు. అయినా ఈమె గురించి నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. రీపోస్ట్ లు చేస్తున్నారు. వీడియోక్లిప్ లు, పాత ఫొటోలు తెగ షేర్ చేస్తున్నారు. తాజాగా ఓ హిందీ ఇంటర్వ్యూలో మరాఠీ నటి గిరిజా ఓకే పాల్గొంది. తన గురించి పలు విషయాలు చెప్పింది. 'కాంతార 1' ఫేమ్ గుల్షన్ దేవయ్య.. తనతో ఓ రొమాంటిక్ సీన్ చేస్తున్నప్పుడు నువ్వు ఓకేనా అని 17 సార్లు తనని అడిగాడని, అలాంటి యాక్టర్స్‌తో కలిసి పనిచేస్తున్నప్పుడు చాలా సౌకర్యంగా ఉంటుందని గిరిజా చెప్పుకొచ్చింది. ఈ బిట్‌తో పాటు ఇంటర్వ్యూకి సంబంధించిన పలు వీడియో క్లిప్స్ ట్విటర్‌లో తెగ కనిపిస్తున్నాయి. స్లీవ్ లెస్ బ్లౌజ్, స్కై బ్లూ చీరలో గిరిజా ఓకే చాలా సింపుల్‌గా ఉన్నప్పటికీ.. నెటిజన్లు ఎందుకో ఇపుడు ఈమెని చూసి ఫిదా అయిపోయినట్లు ఉన్నారు. ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యేసరికి ఈమె ఎవరా అని తెగ కామెంట్స్ పెడుతున్నారు. నేషనల్ క్రష్ అనేస్తున్నారు. 2004 నుంచి సినిమాలు, సీరియల్స్, వెబ్ సిరీస్‌లు చేస్తూ బాగానే గుర్తింపు తెచ్చుకుంది. స్వతహాగా మరాఠీ నటి అయిన గిరిజా ఓక్.. హిందీలోనూ పలు మూవీస్ చేసింది. బాలీవుడ్‌లో 'తారే జమీన్ పర్' ఈమె మొదటి చిత్రం. ఇందులో చిన్న రోల్ చేసినప్పటికీ ఫేమ్ సంపాదించింది. తర్వాత సొంత భాష మరాఠీతో పాటు హిందీలోనూ షోర్ ఇన్ ద సిటీ(2010), కాలా, జవాన్ (2023) చిత్రాలు చేసింది. రీసెంట్‌గా ఓటీటీలో రిలీజైన ఇన్‌స్పెక్టర్ జెండే మూవీలోనూ కనిపించింది. ఇపుడు అనుకోకుండా ట్రెండింగ్ లోకి వచ్చింది.

# నేను మంత్రి పదవి కోరలేదు

(మొదటిపేజీ తరువాయి)

ఓడిపోయే పార్టీలు అదే విధంగా మాట్లాడుతారని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని టీపీసీసీ చీఫ్ స్పష్టతనిచ్చారు. తెలంగాణలో కూడా ఓటు చోరీ జరిగిందన్న మహేష్ కుమార్ గౌడ్.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ చేసి ఎక్కువ సీట్లు గెలిచిందన్నారు. నిజామాబాద్‌లో ఓటు చోరీ చేసినట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీలో ఆధారాలను ఫిరోజ్ ఖాన్ బయట పెట్టాడని, ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తుందనుకోవడం లేదని కూడా టీపీసీసీ చీఫ్ చెప్పారు. 'ఫిరాయింపుల వ్యవహారం స్పీకర్ పరిధిలో ఉంది. దానం నాగేందర్ మా పార్టీ విధానాలు నచ్చి మాతో ప్రయాణిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కేసీఆర్ ఎందుకు ప్రచారం చేయలేదో ఆ పార్టీ నేతలే చెప్పాలి. ఇంపార్టెంట్ వ్యక్తులకు కేసీఆర్ ఫోన్ లు చేసినట్లు మాకు సమాచారం ఉంది. ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరగడం దురదృష్టకరం. ఢిల్లీలో బాంబ్ బ్లాస్టింగ్ కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యమని ఆయన అన్నారు. డీసీసీ అధ్యక్షుల జాబితాను ఏఐసీసీ ఏ క్షణమైనా విడుదల చేసే అవకాశం ఉందన్నారు.

# దేశానికి దారి దీపంలా తెలంగాణ ఆవిష్కరణలు

## రాష్ట్ర ఐటీ ఇండస్ట్రీస్ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

### 'ప్రపంచ తెలుగు ఐటీ మహాసభలు 2025' కౌంట్‌డౌన్ పోస్టర్ ఆవిష్కరణ




**హైదరాబాద్, మహా:** తెలంగాణ ఆవిష్కరణలలో భారతదేశానికి దారిదీపంలా నిలిచిందని రాష్ట్ర ఐటీ ఇండస్ట్రీస్ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మన తెలుగు టెక్నాలజీ నిపుణులు ప్రపంచవ్యాప్తంగా ఆధునిక మార్పులకు దారి తీస్తున్నారని కొనియాడారు. మంత్రి శ్రీధర్ బాబు, ఎంఈఐఎల్ డైరెక్టర్, సేవా కార్యక్రమాల ప్రముఖురాలు సుధా రెడ్డి, ప్రపంచ తెలుగు ఐటీ సదస్సు (డబ్ల్యూటిఐటిసి) ఛైర్మన్ సందీప్ కుమార్ మక్తాలా కలిసి 'ప్రపంచ తెలుగు ఐటీ మహాసభలు 2025' కౌంట్‌డౌన్ పోస్టర్‌ను హైదరాబాద్‌లోని టిహబ్‌లో జరిగిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డబ్ల్యూటీఐటీసీ 2025 దుబాయ్ కాన్ఫరెన్స్ మన గ్లోబల్ ప్రతిభ, ఇన్నోవేషన్, కొలాబరేషన్‌కు వేదికగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ తెలుగు ఐటీ మిషన్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. డిసెంబర్ 12-14, 2025 తేదీలలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ లో జరగనున్న ఈ అంతర్జాతీయ ఐటీ మహాసభల్లో 100 కంటే ఎక్కువ దేశాల తెలుగు సాంకేతిక నిపుణులు, వ్యాపారవేత్తలు, ఇన్నోవేటర్లు పాల్గొననున్నారు. డబ్ల్యూటీఐటీసీ ఛైర్మన్ సందీప్ కుమార్ మక్తాలా మాట్లాడుతూ.. టిహబ్‌లో ఈ కౌంట్‌డౌన్ ప్రారంభంతో, చారిత్రాత్మక గ్లోబల్ ఈవెంట్ కోసం మా పనులు తుది దశకు చేరాయని అన్నారు. డబ్ల్యూటీఐటీసీ 2025లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు టెక్నాలజీ నిపుణులు, ఇన్నోవేటర్లు, ఇన్వెస్టర్లు ఒక్క జెండా కింద ఏకమవుతారని అభిప్రాయపడ్డారు. ఇది గ్లోబల్ టెక్ కథనాన్ని కొత్త దిశలో మలుస్తుందని అన్నారు. దుబాయ్ ఎడిషన్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), బ్లాక్‌చెయిన్, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్స్, ఎమర్జింగ్ టెక్నాలజీస్ వంటి కీలక అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తమ టెక్నాలజీ, స్టార్టప్, ఇన్నోవేషన్ ప్రాధాన్య కార్యక్రమాలను సంయుక్తంగా ప్రదర్శించనున్నాయి.



# కాళేశ్వరం కమిషన్‌పై విచారణ వాయిదా

## జనవరి రెండో వారానికి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, మహా:** కాళేశ్వరం కమిషన్‌పై విచారణను హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు మరో 3 వారాలు గడువు ఇచ్చింది. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, స్మితా సబర్వాల్, ఎస్‌కే జోషికి 3 వారాల గడువు ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. అప్పటివరకు మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాళేశ్వరం కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే.



# కౌశిక్ రెడ్డికి షాక్

- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ హల్‌చల్
- కేసు నమోదు చేసిన పోలీసులు

**హైదరాబాద్, మహా:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదైంది. మంగళవారం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా హల్‌చల్ చేసినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. పోలీసులు చెప్పినా వినకుండా యూసుఫ్‌గూడ వద్ద ఓ ఫంక్షన్‌హాల్లోకి అనుచరులతో ఆయన దూసుకెళ్లారని ఫిర్యాదు అందింది. ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారంటూ కౌశిక్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# బీహార్ పై మరో ఎగ్జిట్ పోల్

## యాక్సిస్ మై ఇండియా అంచనా ఎన్డీఏనే.. రెండుపార్టీల మధ్య తేడా స్వల్పమే

**మహా :** బీహార్ రాష్ట్ర చరిత్రలో తొలిసారి 68.99 శాతంతో రికార్డు స్థాయి పోలింగ్ నమోదైంది. ఈ రికార్డు స్థాయి పోలింగ్ ఏ పార్టీకి లాభం..? అనే చర్చ జరుగుతోంది . అధికార కూటమికే జనం మళ్లీ పట్టం కట్టారని పలు ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేస్తున్నాయి. ఎన్డీయే మ్యాజిక్ ఫిగర్ 122 సీట్లను దాటే ఛాన్స్ ఉందని అంచనా వేశాయి. ప్రతిపక్ష మహాగట్ బంధన్‌కు మరోసారి నిరాశే మిగిలే అవకాశం ఉందని పోల్స్ చెబుతున్నాయి.100 సీట్లకు అటూ ఇటూగానే రావచ్చని అంచనా వేస్తున్నాయి. అయితే వీటన్నింటికి భిన్నంగా యాక్సిస్ మైఇండియా ఎగ్జిట్ పోల్ ఉంది. బీహార్ ఎన్నికల్లో ప్రతిపక్ష మహాగట్ బంధన్‌కు 100కు పైగా సీట్లు లభిస్తాయని చెబుతోంది. ఎన్డీఏ, ఎంజీబీ మధ్య కేవలం మూడు శాతం మాత్రమే ఓట్ల తేడా ఉండే అవకాశం ఉందని తేల్చి చెప్పింది. అంతేకాదు బీహార్ తర్వాతి ముఖ్యమంత్రిగా నితిష్‌కుమార్ కంటే తేజస్వీ యాదవ్ నే ఎక్కవమంది కోరుకుంటున్నట్లు బాంబ్ పేల్చింది.అలాగే ఎన్నికల్లో పురుషులు ఎన్డీఏ వైపు మొగ్గు చూపితే, స్త్రీలు ఎంజీబీ వైపు మొగ్గు చూపారని తెలిపింది.

**జూబ్లీహిల్స్ పై జన్ లోక్ పోల్, కేకే ఎగ్జిట్ పోల్ సర్వేలు**

జూబ్లీహిల్స్ పై సర్వేల పరంపర కొనసాగుతోంది. ఒక్కో ఎగ్జిట్ పోల్ ఒక్కో పార్టీకి అనుకూలంగా ఉంది. కేకే సర్వేలో బీఆర్ఎస్ కు 49 శాతం, కాంగ్రెస్ కు 41శాతం ఇవ్వగా, జన్ లోక్ పోల్ సర్వే బీఆర్ఎస్ ది మూడోస్థానం అని తేల్చిచెప్పింది. జన్ లోక్ పోల్ సర్వే ప్రకారం కాంగ్రెస్ కు 44.76 శాతం, బీజేపీకి 28.65 శాతం, బీఆర్ఎస్ కు 24.65 శాతం ఓట్లు రానున్నాయని చెప్పింది. మొదటిరోజు ఎగ్జిట్ పోల్స్ లో మెజారిటీ సంస్థలు కాంగ్రెస్ వైపు మొగ్గు ఉందని చెప్పాయి. పోలింగ్ మరుసటి రోజు చెప్పిన రెండు సంస్థలు పూర్తి భిన్నంగా చెప్పాయి.

# ఇది ఉగ్రదాడే.. దోషులను విడిచిపెట్టం

## కేంద్ర కేబినెట్ స్పష్టీకరణ

### ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన మోదీ




**ఢిల్లీ, మహా :** ఎర్రకోట మెట్రోస్టేషన్ సమీపంలో జరిగిన పేలుడు ఘటనను ఉగ్రవాద ఘటనగా కేంద్రం పేర్కొంది. ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా సహించేది లేదని పునరుద్ఘాటించింది. పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 7 లోక్‌కల్యాణ్ మార్గ్‌లో బుధవారం సాయంత్రం 7 గంటలకు కేంద్ర కేబినెట్ ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. సుమారు రెండు గంటల సేపు ఈ సమావేశం జరిగింది. ఢిల్లీ పేలుడు ఘటన అత్యంత కిరాతక ఉగ్రవాద చర్యగా క్యాబినెట్ పేర్కొందని, ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది.

**ప్రధాని మోదీ పరామర్శ**

ఢిల్లీ బాంబు పేలుడు బాధితులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం పరామర్శించారు. భూటాన్ పర్యటన ముగించుకుని ఢిల్లీకి చేరుకున్న మోదీ.. ఎయిర్ పోర్టు నుంచి నేరుగా లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆసుపత్రికి చేరుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేలుడు బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యుల బృందంతో సమావేశమై మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ప్రస్తుతం 16 మంది క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడు ప్రమాదంలో 12 మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారు. ఢిల్లీలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తు చేసేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ ఓ ఇంటర్నల్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. సోమవారం జరిగిన బాంబు పేలుడు విచారణను హోం మంత్రిత్వశాఖ మంగళవారం ఎన్ఐఏకి అప్పగించింది. నిఘా వర్గాలు దీన్ని ఉగ్రవాద దాడిగా భావిస్తూ ఉపా సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ దాఖలు చేశాయి. ఈ ఘటనపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అనుమానితుడు ఫోటోను కూడా విడుదల చేశారు. కాగా, ఎర్రకోట ఘటనపై భూటాన్ వేదికగా ప్రధాని మోదీస్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పేలుడు కుట్రదారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ ఘటనలో మరణించిన 12 మంది బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామన్నారు.

# సివిల్స్ విజేతలకు తీపికబురు

## రూ. లక్ష ప్రోత్సాహకం ప్రకటించిన సీఎం రేవంత్

### రాజీవ్ సివిల్స్ అభయహస్తం సాయం కింద అందజేత

**హైదరాబాద్, మహా:** తెలంగాణ నుంచి యూపీఎస్సీ మెయిన్స్ 2025 ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. సివిల్స్ సాధించాలన్న లక్ష్యంతో పరీక్షలకు సిద్ధమయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం గత ఏడాది రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించి అభ్యర్థులకు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది కూడా సింగరేణి సంస్థ అధ్వర్యంలో 202 మందికి 1 లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించింది. తాజాగా యూపీఎస్సీ ప్రకటించిన మెయిన్స్ ఫలితాల్లో రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 43 మంది విజేతలుగా నిలిచారు. మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులకు గతేడాది మాదిరిగా ఈసారి కూడా ఇంటర్వ్యూలకు సన్నద్ధం అయ్యేందుకు మరో లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు.




File Photo

# రూల్స్ బ్రేక్ చేసే వాహనాలపై కఠిన చర్యలు

## అదనపు పెనాల్టీతో పాటు వాహనాలు సీజ్ చేసేలా చర్యలు

### నిరంతరం ఎన్ఫోర్స్మెంట్ ఉండేలా ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ యాక్షన్

### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్, మహా:** రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు రవాణా శాఖలో నిరంతరం ఎన్ఫోర్స్మెంట్ ఉండేలా ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించింది. ఎన్ఫోర్స్మెంట్ కఠినతరం చేయడానికి సచివాలయంలో రవాణా శాఖ ముఖ్య అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్ఫోర్స్మెంట్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 బృందాలు, రాష్ట్రస్థాయిలో మూడు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతిరోజు విధిగా ఆకస్మిక తనిఖీలు చేపట్టేలా ఆ రోజు చేయాల్సిన ఎన్ఫోర్స్మెంట్ ప్రాంతాలపై ఆయా బృందాలకు ఉదయం ఆరు గంటలకు రవాణా శాఖ ఉన్నతాధికారుల నుంచి సమాచారం తెలపనున్నారు. ముఖ్యంగా ఓవర్ లోడింగ్ లారీలు, బస్సులు మినరల్ ట్రాన్స్పోర్ట్ లో సాండ్, ఫ్లైయాష్, స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్, వాహనాల ఫిట్నెస్, పొల్యూషన్, చలానాలపై ఈ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు తనిఖీలు చేయనున్నాయి. వాటికి అదనపు పెనాల్టీతో పాటు వాహనాలు సీజ్ చేసేలా చర్యలు తీసుకోనున్నారు. ఒక్కో బృందంలో డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐ ఇతర సిబ్బంది ఉండనున్నారు. ఎన్ఫోర్స్మెంట్ బృందాలు ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ సంబంధిత ట్రాక్టర్ లను వేధింపులకు గురి చేయరాదని ఆదేశాలు జారీ చేశారు. గతవారం చేవెళ్ల బస్సు ప్రమాదం అనంతరం నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై తీసుకున్న చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమీషనర్ ఇలంబర్తి, జేటీసీయూ రమేష్, చంద్రశేఖర్, శివలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు గుడ్ న్యూస్

- డైట్, అద్దె, మధ్యాహ్న భోజన బకాయిల విడుదల
- రూ. 163 కోట్లు వెంటనే చెల్లించాలని భట్టి విక్రమార్క ఆదేశాలు
- నిర్వాహకులు నాణ్యతలో ఎక్కడ రాజీ పడవద్దని సూచన

**హైదరాబాద్, మహా:** ఎస్సీ, మైనార్టీ గురుకులాల డైట్, అద్దె బకాయిలు, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బకాయిలు మొత్తం సుమారు రూ. 163 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన ప్రజా భవన్ లో ఆర్థిక శాఖ, గురుకులాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ఎస్సీ గురుకులాలు, హాస్టళ్లు, ఇతర సంస్థలకు సంబంధించిన డైట్, అద్దె, కాస్మోటిక్స్ బకాయిలకు సంబంధించిన రూ. 51.36 కోట్లు విడుదల చేయాలని డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. వీటితోపాటు రాష్ట్రంలోని అన్ని మైనారిటీ గురుకులాలు మైనార్టీ విద్యాసంస్థలకు సంబంధించిన డైట్, అద్దె బకాయిలు రూ. 47.61 కోట్లు విడుదల చేయాలని ఆదేశించారు.




**నిర్దేశించిన మెనూ పూర్తిస్థాయిలో పాటించాలి..**

అదేవిధంగా రాష్ట్రంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న 63.92 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో, వైవిధ్యంతో కూడిన ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశ్యంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గురుకులాలు, వసతిగృహ విద్యార్థుల డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 పెంచిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిర్వాహకులు నాణ్యతలో ఎక్కడ రాజీ పడవద్దని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ పూర్తిస్థాయిలో పాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంస్థల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అధికారులు నిర్దేశిత క్యాలెండర్ ప్రకారం సందర్శించాలని, సమీక్షించాలని డిప్యూటీ సీఎం సూచించారు. అధికారుల సందర్శనకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు నిర్వాహకులు నివేదించాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో ప్రజల డబ్బు

## కాళేశ్వరం బారేజీల పునరుద్ధరణకు శాస్త్రీయ చర్యలు

- రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బారేజీల రక్షణకు చర్యలు చేపడుతాం
- సాగు నీటి ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ అధికారులతో సమీక్ష

**హైదరాబాద్, మహా:** కాళేశ్వరం ప్రాజెక్ట్ బారేజీల పునరుద్ధరణకు శాస్త్రీయ చర్యలు తీసుకుంటామని, మేడిగడ్డ, అన్నారం, సుందిల్లా బారేజీల రక్షణకు చర్యలు చేపడుతామని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, సీడబ్ల్యుపీఆర్‌ఎస్ పర్యవేక్షణలో బారేజీల పునరుద్ధరణ చేస్తామన్నారు. కాళేశ్వరం సహా పలు సాగు నీటి ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. సమ్మక్క సారక్క, సీతారామ సాగర్, డిండీ, సింగూరు కాల్వ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. కాళేశ్వరం బ్యారేజీల అక్రమాలు, మరమ్మతులపైన విజిలెన్స్, న్యాయ కమిషన్, డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. డిజైన్, క్వాలిటీ లోపాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పరీక్షలు పూర్తయ్యాక సీడబ్ల్యూసీ ఆమోదంతో పనులు ప్రారంభిసామని తెలిపారు. మరమ్మత్తు ఖర్చు కాంట్రాక్టర్ల ద్వారానే భరింపజేస్తాం అని స్పష్టం చేశారు. ప్రతి ప్రాజెక్ట్‌లో పారదర్శకత, సాంకేతిక సమగ్రతకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో ప్రజల డబ్బు ఉందని, బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పనులు కొనసాగిస్తాం అని స్పష్టం చేశారు.



**రైతులకు కనీస వసతులు ఏర్పాటు చేయాలి..**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ భేటీ రాష్ట్ర సచివాలయంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ బృందం సమావేశమయ్యింది. ప్రధానంగా ధాన్యం కొనుగోళ్ల సమయంలో రైతులు పడ్తున్న ఇబ్బందులను కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డిలు మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకెళ్లారు. కొనుగోలు సెంటర్ల వద్ద రైతులకు పక్కా రసీదులు ఇవ్వకుండా అధికారులు ఇబ్బంది పెడ్తున్నట్లు వివరించారు. ఇక తూకం వేసిన ధాన్యాన్ని లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపిస్తున్నారని, అయితే రైస్ మిల్లుల్లో ధాన్యం దించే వరకు రైతులను బాధ్యులుగా చేయడం సరైంది కాదన్నారు. చాలా ప్రాంతాల నుండి రైతులు ఈ విషయంపై రైతు కమిషన్‌కు ఫిర్యాదులు చేసినట్లుగా మంత్రి ద్రుష్టికి తీసుకెళ్లడంతో.. వెంటనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సివిల్ సప్లయ్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రకు ఫోన్ చేసి ఇలాంటివి మరోసారి జరగకుండా చూసుకోవాలని ఆదేశాలిచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కూడా రైతులకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు.

## చంచల్ గూడ జైల్లో తన్నుకున్న రౌడీలు

### తీవ్ర ఉద్రిక్తత

గాయపడ్డ ఖైదీలను ఆస్పత్రికి తరలించిన అధికారులు

**హైదరాబద్, మహా :** చంచల్ గూడ జైలులో ఇద్దరు రౌడీషీటర్లు తన్నుకున్నారు. రౌడీల పరస్పర దాడిలో జైలు ములాఖత్ గది అద్దాలు ధ్వంసమయ్యాయి. దాడిలో రౌడీలు ఇద్దరు గాయాలపాలయ్యారు. రౌడీల దాడితో జైలులోని ములాఖత్ గదితో పాటు పరిసరాలు దద్దరిల్లాయి. ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితులలో జైలు సిబ్బందితో పాటు కొంత మంది ఖైదీలు నివ్వెర పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బుధవారం సాయంత్రం సరిగ్గా 4.30కి ఖైదీలు తమ బంధువులను కలిసే ములాఖత్ రూమ్ వద్ద ఒక్కసారిగా ఘర్షణకు దిగారు. ఓ నేరంపై మంగళవారం జైలుకు వచ్చిన ఖైదీ జాబ్రీపై మరో పాత ఖైదీ దస్తగిరి పరస్పరం దాడికి దిగారు. ఈ పెనుగులాటలో ఖైదీ జాబ్రీకి తీవ్రంగా గాయాలయ్యాయి. హఠాత్ పరిణామం తర్వాత తేరుకున్న జైలు అధికారులు పరిస్థితిని చక్కదిద్ది గాయపడ్డ ఖైదీలను వేర్వేరు ఆస్పత్రులకు చికిత్స నిమిత్తం తరలించారు. గొడవకు కారణం ఏమిటి, రౌడీల మధ్య ఉన్న పాత గొడవలు ఏమిటన్న విషయంపై ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు.




## బాంబు పేలుళ్లతో బీజేపీకి ఏం సంబంధం?

- ఇంతకంటే దేశద్రోహం ఇంకొకటి ఉండదు
- ఎన్నికలు వస్తే బ్లాస్ట్ జరుగుతున్నాయని నీచంగా పోస్టులా?
- మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఫైర్

**సంగారెడ్డి, మహా:** ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల ఘటనను బీజేపీకి ఆపాదిస్తూ కొందరు సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాన్ని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేయడం దేశద్రోహం కిందికే వస్తుందని ఆయన హెచ్చరించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డిలో నిర్వహించిన 'సర్దార్‌ఏక్తా పాదయాత్ర'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. "చేతిలో ఫోన్ ఉంది కదా అని ఇష్టమొచ్చినట్లు పోస్టులు పెడుతున్నారు. ఎన్నికలు వస్తున్నాయంటే పేలుళ్లు జరుగుతాయని, దీని వెనుక బీజేపీ ఉందని నీచంగా మాట్లాడుతున్నారు. అసలు బాంబు పేలుళ్లకు, బీజేపీకి ఏం సంబంధం?" అని రఘునందన్ రావు ప్రశ్నించారు.

**బురద చల్లడం దారుణం..**

ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్న వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, ప్రజలు ఎవరూ ఇలాంటి వారిని సమర్థించవద్దని ఆయన కోరారు. ఢిల్లీలో బాంబులు పేల్చాలని ఒక వర్గం వారు కుట్ర పన్నారని, ఇప్పుడు ఆ నెపాన్ని బీజేపీపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని రఘునందన్ రావు ఆరోపించారు. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు. ఉగ్రవాద చర్యలను ఖండించాల్సింది పోయి, ఒక రాజకీయ పార్టీపై బురద చల్లడం దారుణమని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

## సంధ్యా కన్వెన్షన్ యజమానికి హైకోర్టు షాక్

### ఆక్రమణలు తొలగించాల్సిందేనని ఆదేశం

**హైదరాబాద్, మహా :** గచ్చిబౌలిలోని ఎఫ్‌సీఐ లేఅవుట్‌లో సంధ్యా కన్వెన్షన్ హాల్ యజమాని శ్రీధర్ రావు అక్రమాలపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రోడ్లు, పార్కులు, ప్లాట్లను ఆక్రమించుకున్నారని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో బాధితులకు తాము అండగా ఉంటామని కోర్టు భరోసా ఇచ్చింది. లేఅవుట్ సరిహద్దులు మార్చడానికి వీల్లేదని స్పష్టం చేస్తూ, రోడ్లను పునరుద్ధరించాలంటూ హైడ్రాను కోర్టు ఆదేశించింది. శ్రీధర్ రావుపై గతంలో గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఎఫ్‌సీఐ లేఔట్‌లో ఉన్న ఖాళీ స్థలాలను శ్రీధర్ రావు ఆక్రమించుకున్నారని గతంలో ఆయనపై పలు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై విచారించిన హైకోర్టు.. కీలక వ్యాఖ్యలు చేసింది. ఒక లేఅవుట్ ఖరారు అయిన తర్వాత, దాని సరిహద్దులను, కేటాయించిన స్థలాలను మార్చడానికి వీల్లేదని న్యాయమూర్తి బి. విజయసేన్ రెడ్డి స్పష్టం చేశారు. కానీ సంధ్యా కన్వెన్షన్ యజమాని 20 ఎకరాల లేఅవుట్‌లోని 162 ప్లాట్లలో ఎక్కువ భాగం తనదేనని.. అలానే, ఎక్కువ ప్లాట్లు తమవేనని చెప్పుకుంటూ ఇతరుల స్థలాలను ఆక్రమించుకుంటున్నారని కోర్టు అభిప్రాయపడింది. రోడ్లు, పార్కులను అక్రమంగా ఆక్రమించుకుంటే వ్యవస్థ మౌనంగా ఉండదని కోర్టు హెచ్చరించింది. ఇటీవల హైడ్రా (హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఆ లేఅవుట్‌లోని కొన్ని రోడ్ల ఆక్రమణలను తొలగించింది. దీనిని శ్రీధర్ రావు హైకోర్టులో సవాలు చేశారు. విచారణలో, బాధితులైన పలువురు ప్లాట్ యజమానులు తమ సమస్యలను కోర్టు ముందుంచారు. శ్రీధర్ రావు లేఅవుట్ సరిహద్దులను చెరిపివేసి, రోడ్లు, పార్కులు, పక్కనున్న ప్లాట్లను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టారని వారు ఆరోపించారు. కొంతమంది ప్లాట్ యజమానులు శ్రీధర్ రావు చాలా ప్లాట్లు కొనుగోలు చేసి, మిగిలిన వాటిని కూడా తమ ఆధీనంలోకి తెచ్చుకోవడానికి ఇతర యజమానులను బెదిరిస్తున్నారని కోర్టుకు తెలిపారు. తాజాగా ఓ మహిళా ప్లాట్ యజమానిపై దాడి జరిగిందని, ఆమెపై అక్రమ కేసులు కూడా పెట్టారని బాధితులు కోర్టు దృష్టికి తెచ్చారు. గతంలో శ్రీధర్ రావుపై నమోదైన మరో కేసులో సుప్రీంకోర్టు అతడికి రూ. 10 లక్షల జరిమానా విధించిందని బాధితులు కోర్టుకు వెల్లడించారు. బెదిరింపులకు పాల్పడటం వల్ల తాము తమ సొంత ప్లాట్లకు వెళ్లడం లేదని తెలిపిన బాధితులు గతంలోనే హైడ్రాను ఆశ్రయించారు.

# ఎర్రకోట ఘటన వెనుక భారీ కుట్ర

## దేశంలో భారీ పేలుళ్ళకు జైషే ప్లాన్

- పహల్గాం ప్రతీకారానికి భారత్ పై ఉగ్ర సంస్థ గురి
- విచారణలో తవ్వేన కొద్దీ వెలికి వస్తున్న అనేక అంశాలు
- వేర్వేరు కోణాల్లో దర్యాప్తును సాగిస్తున్న భద్రతా సంస్థలు
- దేశాన్ని అతలాకుతలం చేయాలన్నది వారి లక్ష్యమంటున్న దర్యాప్తు సంస్థలు
- ముున్ముందు భారీ అరెస్టులుండవచ్చని సంకేతాలు
- సీరియస్‌గా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం
- 200 ఐఈడీలతో 26/11 తరహా కుట్రకు ప్లాన్

**మహా :** సోమవారం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటన వెనుక ఉగ్రవాదుల పెద్ద కుట్ర బయటపడుతోంది. దర్యాప్తు అధికారులు తవ్వే కొద్దీ ఘటనకు సంబంధించిన సంచలన వివరాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుడు వెనక జైషే మహ్మద్ ముఠాకు సంబంధాలున్నాయని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చిన దర్యాప్తు సంస్థలు ఉగ్రవాదులు 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు పథక రచన చేసినట్లు అనుమానిస్తున్నారు. ఉగ్రవాదుల లక్ష్యంలో లక్ష్యంలో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం వంటి ప్రముఖ కట్టడాలతో పాటు అయోధ్యలోని రామాలయం, వారణాసిలోని కాశీ విశ్వనాథ దేవాలయంతో పాటు మరిన్ని కీలక ప్రదేశాలున్నట్లు గుర్తించారు. ఎర్రకోట వద్ద జరిగిన క్షణాలలో అక్కడకు చేరుకున్న కేంద్ర దర్యాప్తు సంస్థలు సంఘటన ప్రాంతాల్లోని ప్రతి అణువును క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాల కోసం జల్లెడ పడుతున్నారు. దీంతో పాటు ఘటన స్థలంలోని సీసీ కెమెరాలతో పాటు పరిసర ప్రాంతాలలోని సీసీ కెమెరాలను కూడా వడపోస్తున్నారు. ఈ దిశలో కొంత పురోగతి సాధించిన అధికారులు కుట్ర వెనుక ప్రధాన సూత్రదారులను కూడా గుర్తించారు. పలువురిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అదుపులో ఉన్న వారిని ప్రశ్నించిన అధికారులకు దిమ్మతిరిగే సమాచారం లభించినట్లు తెలుస్తోంది. దాడి వెనుక పాక్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ప్రమేయం ఉన్నట్లు బయటపడింది. వైద్యుల టెర్రర్ మాడ్యూల్‌గా పిలుస్తున్న ఈ గ్రూప్ ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా విధ్వంసకర దాడులకు సిద్ధమవుతోందని అధికార వర్గాలు తెలిపాయి.

దర్యాప్తు సంస్థల వివరాల ప్రకారం, టెర్రర్ మాడ్యూల్ జనవరి నెల నుంచే పథకం ప్రకారం పనిచేస్తోందని బహిర్గతమైంది. అత్యంత శక్తివంతమైన సుమారు 200 ఐఈడీలను సిద్ధం చేసే పనిలో నిమగ్నమై ఉన్నట్లు తేలింది. వీటిని ఉపయోగించి ఢిల్లీలోని ముఖ్య ప్రాంతాలతో పాటు యూపీలోని పలు కీలక ప్రాంతాలు రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద భారీ పేలుళ్లకు పన్నాగం పన్నారు. ఈ ఉగ్రవాద ముఠా కేవలం రాజధానికే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా వరుస దాడులకు సిద్ధమవుతోందని సమాచారం. ఇందుకోసం కొన్ని ప్రాంతాలలో రెక్కీకూడ నిర్వహించినట్లు తేలింది. టెర్రర్ నెట్‌వర్క్‌పై ఇటీవల జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా చేసిన ఆపరేషన్‌లో పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఆపరేషన్‌లో 2,900 కిలోల పేలుడు పదార్థాలు అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ వంటివి సీజ్ చేశారు. ఈ పరిమాణం ద్వారా ఉగ్రవాదులు పెద్ద స్థాయిలో దాడులకు సిద్ధమైనట్లు అధికారులు నిర్ధారణకు వచ్చారు. పహల్గాం దాడి తర్వాత భారత దేశం పాక్ సరిహద్దులలోని టెర్రర్ స్థావరాలను ధ్వంసం చేసింది. దీంతో ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న పాకిస్తాన్ జైషే మహ్మద్ సంస్థకు కావాల్సిన నిధులు, పేలుడు సామాగ్రిని సమకూర్చి భారతదేశంలోని పలు కీలక ప్రాంతాలలో పేలుళ్ళకు పాల్పడటంతో పాటు భారీ ఎత్తున ప్రాణనష్టం సంబవించేందుకు కావాల్సిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించినట్లు దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి.

ఎర్రకోట సమీపంలో పేలుడు జరిగిన ప్రదేశం నుంచి ఫోరెన్సిక్ నిపుణులు దాదాపు 40 నమూనాలను సేకరించి వాటిని వాటిని విశ్లేషించగా అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లు లభించాయని, అదనంగా మరొక అత్యంత శక్తిమంతమైన పేలుడు పదార్థం కూడా ఉన్నట్లు గుర్తించారు. అయితే ఈ పేలుడు పదార్థం ఏమిటన్నది తేల్చే పనిలో ఫోరెన్సిక్ టీం ఒకటి నిమగ్నమైంది. ఎర్రకోట వద్ద జరిగిన పేలుడుపై నిగ్గుతేల్చేందుకు 10 మంది అధికారుల బృందం పని చేస్తోంది. ఉగ్ర కోణం జమ్మూలోనూ బహిర్గతం కావడంతో జమ్మూకశ్మీర్, ఢిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు వివరాలను సేకరించి, అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తోంది. నిందితుల ఆర్థిక లావాదేవీలు, విదేశీ ఫండింగ్ మూలాలు, వారిని వెనక ఉన్న మాస్టర్‌మైండ్ ఎవరన్నది తేల్చే పనిలో అధికారులున్నారు. జైషే అహ్మద్ నెట్ వర్క్ దేశవ్యాప్తంగా విస్తరించిన దృష్ట్యా, గతంలో ఉగ్రమూలాలు బయటపడిన ప్రాంతాలు, తాజాగా దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన ప్రాంతాలలో నిఘాను తీవ్రం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నిరోధక చర్యలపై చర్చించనున్నట్లు ఐబీ అధికారులతోనూ దర్యాప్తు సంస్థలు చర్చిస్తున్నాయి.

**హర్యానాకు ప్రత్యేక టీం**

**అల్ ఫలాహ్ యూనివర్సిటీలో సోదాలు**

ఢిల్లీ పేలుడు ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండగానే మరోవైపు కేంద్ర దర్యాప్తు సంస్థలు హర్యానాలోని 'అల్ ఫలాహ్' వైద్య కళాశాలలో సోదాలను నిర్వహించారు. ప్రతిష్ఠాత్మక జామియా, అలీగఢ్ విశ్వవిద్యాలయాలకు ప్రత్యామ్నాయంగా కన్పించిన అల్‌ఫలాహ్ యూనివర్సిటీ ఇప్పుడు ఉగ్ర కుట్రలకు కేంద్రబిందువుగా మారడంపై కేంద్ర సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వైద్యులు, టీచర్ల ముసుగులో ఈ విశ్వవిద్యాలయాన్ని కొందరు తమ ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా మార్చుకున్నారన్న అనుమానాలను దర్యాప్తు సంస్థలు వ్యక్తం చేస్తున్నాయి. ఎర్రకోట వద్ద పేలుడు జరిగిన కారును డాక్టర్ ఉమర్ నబీ, అల్‌ఫలాహ్ యూనివర్సిటీలో రెసిడెంట్ డాక్టర్‌గా పనిచేసినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తు చేస్తున్నాయి. అంతేకాకుండా ఇదే యూనివర్సిటీకి చెందిన మరో ఇద్దరు డాక్టర్లు ముజమ్మిల్ షకీల్, షాహీన్ షాహిద్‌ను 2,900 కిలోల పేలుడు పదార్థాల కేసులో పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఈ యూనివర్సిటీపై దృష్టిసారించిన దర్యాప్తు అధికారులు అక్కడ విస్తృతంగా సోదాలు చేపట్టారు. ఉమర్, ముజమ్మిల్ నివాసం ఉండే గదులను తనిఖీ చేయడంతో పాటు యూనివర్సిటీలోని కొంతమంది వైద్యులు, సిబ్బందిని కూడా ప్రశ్నించారు. మరోవైపు హర్యానాలోని మేవాత్‌కు చెందిన మౌల్వీ ఇష్తియాక్ అనే మత ప్రచారకుడిని టెర్రర్ మాడ్యూల్‌కు సంబంధించి జమ్ముకశ్మీర్ పోలీసులు శ్రీనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఇతడు కూడా అల్‌ఫలాహ్ యూనివర్సిటీ సముదాయంలో అద్దె ఇంట్లో ఉంటున్నట్టు అధికారులు గుర్తించారు.

అల్‌ఫలాహ్ వైద్యకళాశాలలో టెర్రర్ మాడ్యూల్‌ను ఏర్పాటు చేసిన ప్రధాన సూత్రధారి ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్‌ను అరెస్టు చేసిన జమ్ముకశ్మీర్ పోలీసులు అతడి నుంచి కీలక విషయాలు రాబట్టినట్టు సమాచారం. అల్ ఫలాహ్ కళాశాలలో చదువుతున్న వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోయడంలో ఇమామ్ అర్ఫాన్ అహ్మద్ కీలక పాత్ర పోషించినట్లు జమ్ముకశఅమీర్ పోలీసులు గుర్తించారు. పాకిస్తాన్ కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ నుంచి ప్రేరణ పొందిన ఇర్ఫాన్, ఫరీదాబాద్‌లోని వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోసినట్లు, జైషేకు సంబంధించిన వీడియోలను పదేపదే విద్యార్థులకు చూపించినట్లు బయటపడింది. మొత్తం ఉగ్రవాద మాడ్యూల్‌ను ఇర్ఫాన్ రూపొందించాడని, ఈ మాడ్యూల్ బయటపడిన నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్ ఢిల్లీ పేలుడుకు కారణమైనట్లు దర్యాప్తు అధికారులు పేర్కొంటున్నారు.



# సర్వే పటం ఉంటేనే రిజిస్ట్రేషన్

## భూముల డబుల్ రిజిస్ట్రేషన్లకు చెక్.. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియలో కొత్త శకం

**హైదరాబాద్, మహా :** సాగు భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ల ప్రక్రియలో అక్రమాలకు శాశ్వత అడ్డుకట్ట వేసేందుకు రెవెన్యూ శాఖ కీలక సంస్కరణకు సిద్ధమైంది. ఇకపై ప్రతి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ దరఖాస్తుకు భూమి సబ్ డివిజన్ సర్వే పటం తప్పనిసరిగా జోడించే విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. డబుల్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్లు వంటి అక్రమాలను నిరోధించడమే ఈ సంస్కరణ ముఖ్య ఉద్దేశం. అయితే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త విధానం విజయవంతం కావడానికి.. నెలకు 40 వేలకు పైగా జరుగుతున్న భారీ సంఖ్యలో ఉన్న లావాదేవీలకు సకాలంలో సబ్ డివిజన్ పటాలను అందించడం సవాలుగా మారింది. ఈ సవాలును అధిగమించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 3,456 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించింది. గత నెల 19న ముఖ్యమంత్రి చేతుల మీదుగా వీరికి లైసెన్సులు అందజేయగా.. ప్రస్తుతం వీరిని మండల స్థాయిలో సర్దుబాటు చేస్తున్నారు.. రిజిస్ట్రేషన్ల సమయంలో సబ్ డివిజన్ సర్వే పటాన్ని జతచేసే విధానాన్ని అమలు చేయడానికి వీలుగా ప్రభుత్వం ఇప్పటికే భూ భారతి చట్టంలో ప్రత్యేక సెక్షన్‌ను ఏర్పాటు చేసింది. దీని ద్వారా భూమి హద్దులు, విస్తీర్ణంపై ఖచ్చితమైన వివరాలు రిజిస్ట్రేషన్ దస్తావేజులో చేరతాయి. భూమి లేకున్నా పాత దస్తావేజులు చూపించి రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం, ప్రభుత్వ లేదా వివాదాస్పద భూములను రిజిస్టర్ చేయడం వంటి అక్రమాలకు ఈ విధానం తావు ఇవ్వదని రెవెన్యూ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. మొదటి విడతలో శిక్షణ పూర్తి చేసుకుని మండలాల్లో అందుబాటులోకి వచ్చిన లైసెన్స్‌డ్ సర్వేయర్లతో సబ్ డివిజన్ సర్వే పటాల రూపకల్పనను వెంటనే ప్రారంభించాలని రెవెన్యూ శాఖ భావిస్తోంది. కొద్దిరోజుల్లోనే ఈ ప్రక్రియను ప్రారంభించేందుకు సంబంధించిన జీవో జారీ అయ్యే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ఇందుకు అదనంగా, భూమి హక్కుల వివరాల ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు, జిల్లాల్లోని కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ఎంజాయ్‌మెంట్ సర్వేను కూడా నిర్వహించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ సర్వే ద్వారా భూమిని ప్రస్తుతం ఎవరు అనుభవిస్తున్నారనే వివరాలు సేకరించి రికార్డుల్లో నమోదు చేస్తారు. ఈ కొత్త విధానం అమలులోకి వస్తే భూ యజమానులకు వారి ఆస్తిపై మరింత చట్టపరమైన భద్రత లభించడంతో పాటు, భవిష్యత్తులో భూ వివాదాలు గణనీయంగా తగ్గుతాయని రెవెన్యూ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# యూపీఎస్ సీ సివిల్స్ మెయిన్స్ ఫలితాల విడుదల

## 979 పోస్టులకు ఎంపికైన 2736 మంది

### ఇంటర్వ్యూ తేదీని త్వరలోనే ప్రకటిస్తామన్నయూపీఎస్ సీ

**న్యూఢిల్లీ, మహా :** యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షల మెయిన్ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదు చేసి రిజల్ట్స్ చెక్ చేసుకోవచ్చని యూపీఎస్ సీ తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది ఆగస్టు 22వ తేదీ నుంచి 31వ తేదీ వరకు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన వారిని మాత్రమే తుది దశ ఇంటర్వ్యూకి పిలుస్తారు. కాగా తాజా ఫలితాల్లో మొత్తం 2,736 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూ (పర్సనాలిటీ టెస్ట్ రౌండ్)లకు ఎంపికైనట్లు తెలుస్తోంది. ఇంటర్వ్యూ పూర్తయిన తర్వాత మెయిన్స్, ఇంటర్వ్యూకి కలిపి వచ్చిన మొత్తం మార్కులతో మెరిట్ లిస్ట్ విడుదల చేస్తారు. ఫైనల్‌గా వచ్చిన మార్కుల ఆధారంగా ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్), ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్)తో పాటు ఇతర సెంట్రల్ సర్వీసెస్ అయిన గ్రూప్ 'ఏ' గ్రూప్ 'బి' వంటి పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ తేదీని త్వరలోనే యూపీఎస్సీ ప్రకటించనుంది. ఈ ఇంటర్వ్యూలు న్యూఢిల్లీ షాజహాన్ రోడ్‌లో ఉన్న ధోల్‌పూర్ హౌస్‌లోని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలో జరుగుతాయని అధికారులు వెల్లడించారు. పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూలు) షెడ్యూల్ తదనుగుణంగా అందుబాటులో ఉంచుతారు. అభ్యర్థుల పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూలు) ఈసమ్మన్ లెటర్లు కూడా తగిన సమయంలో అందుబాటులో ఉంచుతారు, వీటిని కమిషన్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కాగా ఈ ఏడాది మొత్తం 979 పోస్టులను కమిషన్ ఎంపిక చేయనుండగా. 2,736 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకానున్నారు.




# సైబర్ ఉచ్చులో హైదరాబాద్ యువతి

## మార్ఫింగ్ వీడియోలతో బ్లాక్‌మెయిల్... రూ. 1.45 లక్షలు వసూలు

**హైదరాబాద్, మహా :** సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ సైబర్ నేరగాళ్లు సాగిస్తున్న బ్లాక్‌మెయిల్ ఉచ్చులో తాజాగా హైదరాబాద్ యువతి చిక్కుకుంది. గోషామహల్ పరిధిలోని గౌలిగూడకు చెందిన 26 ఏళ్ల యువతి బాధితురాలిగా మారింది. సైబర్ నేరగాళ్లు ఈ యువతికి సంబంధించిన మార్ఫింగ్ చేసిన అశ్లీల వీడియోలను పంపి భయపెట్టి దశలవారీగా ఆమె నుంచి రూ. 1.45 లక్షల వరకు వసూలు చేశారు. ఈ వేధింపుల పర్వం గత నెల అక్టోబర్ 10న ప్రారంభమైంది. బాధితురాలికి వాట్సాప్‌లో ఒక సందేశం వచ్చింది. అందులో ఆమె రూ.7 వేల రుణం తీసుకున్నారని వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. ఆ మహిళ తాను ఎప్పుడూ రుణం తీసుకోలేదని ఖండించినప్పటికీ సైబర్ నేరగాళ్లు ఆమెకు నిరంతరం ఫోన్లు, సందేశాలు పంపిస్తూ తీవ్రంగా వేధించారు. వేధింపులు భరించలేక, బాధితురాలు ఆ మొత్తాన్ని చెల్లించింది. తర్వాత కూడా నేరగాళ్ల వేధింపులు ఆగలేదు. మరింత డబ్బు లాగడానికి వారు తమ పద్ధతిని మార్చుకున్నారు. ఆమె ముఖాన్ని ఉపయోగించి తయారు చేసిన మార్ఫింగ్ చేసిన అశ్లీల వీడియోలను బాధితురాలికి పంపారు. ఆ వీడియోలను ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో షేర్ చేస్తామని బెదిరించారు. పరువు పోతుందన్న భయంతో, సామాజికంగా ఎదురయ్యే సమస్యలకు భయపడి బాధితురాలు నిస్సహాయంగా వారి డిమాండ్లకు అంగీకరించింది. ఈ విధంగా ఆమె మొత్తం రూ. 1.45 లక్షలు వారికి బదిలీ చేసింది. నిరంతర వేధింపులు, పదే పదే ఫోన్ కాల్స్ కొనసాగడంతో బాధితురాలు చివరకు తన కుటుంబ సభ్యులకు ఈ విషయాన్ని వెల్లడించింది. వారి మద్దతుతో ఆమె హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి ఈ నేరానికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి, పట్టుకునేందుకు దర్యాప్తు చేస్తున్నారు.



EDITORIAL సంపాదకీయం

# ఢిల్లీ రెడ్ ఫోర్ట్ బాంబు పేలుడు
# దేశంలో ఉగ్రవాదానికి ఆధారాలు...!





- గంట సోమన్న,
సీనియర్ జర్నలిస్ట్

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రక రెడ్ ఫోర్ట్ సమీపంలో నాలుగు రోజుల క్రితం(నవంబర్ 10న) జరిగిన కారు బాంబు పేలుడు దేశవ్యాప్తంగా మరోసారి ఉగ్రభయాన్ని సృష్టించింది. హ్యుండాయ్ ఐ20 కారులో అమ్మోనియం నైట్రేట్ ఫ్యూయల్ ఆయిల్ (ఏఎన్ఎఫ్ఓ) పేలుడు పదార్థాలతో చేసిన బాంబు పేలుడు ధాటికి 13 మంది ప్రాణాలు కోల్పోగా 20 మందికి పైగా గాయపడ్డారు.ఈ ఘటన ఉగ్రవాద దాడిగా అనుమానించబడుతున్న నేపథ్యంలో భారతదేశంలో ఉగ్రవాదులకు ఊతమిస్తున్న అంశాలు మళ్లీ చర్చనీయాంశమయ్యాయి. పాకిస్తాన్‌కు చెందిన జైష్ఎ మహమ్మద్ (జేఈఎం) ఉగ్రవాద సంస్థతో బాంబు పేలుళ్ల లింక్‌లు బయటపడటంతో ,ఈ ఘటన కేవలం స్థానిక సమస్యగా కాకుండా అంతర్జాతీయ భద్రతకు సవాలుగా మారింది.ఈ పేలుడు ఢిల్లీలో 2011 తర్వాత జరిగిన పెద్ద ఉగ్రవాద దాడిగా కనిపిస్తుంది.14 సంవత్సరాలు ఢిల్లీ శాంతియుతంగా ఉండటం వల్ల,ఈ ఘటన పాత భయాలను మళ్లీ గుర్తుకుతెస్తుంది.ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఘటనను 'కుట్ర'గా పేర్కొని,ఈ దాడికి బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటించారు.కానీ,బలమైన రక్షణ వలయంలో ఉండే దేశ రాజధానిలో ఉగ్రదాడి జరగడం దేశ ప్రజలను విస్మయానికి గురిచేస్తుంది.

**ఉగ్రదాడి నేపథ్యంలో దేశంలో ఉగ్రవాదానికి ఊతమిస్తున్న ప్రధాన అంశాలు**

మొదటిది పాకిస్తాన్ సపోర్ట్‌తో క్రాస్‌బోర్డర్ ఉగ్రవాదం సాగించడం.భారతదేశంలో ఉగ్రవాదానికి ప్రధానంగా పాకిస్తాన్ నుండి ఉగ్ర సంస్థలకు వచ్చే సహకారమే. దేశంలో జరిగే ఉగ్రదాడుల వెనుక పాకిస్తాన్ హస్తం ఉందనేది జగమెరిగిన సత్యం.ఈ రెడ్ ఫోర్ట్ పేలుడు జేఈఎంతో ముడిపడి ఉందని దర్యాప్తు సంస్థ కూడా బయటపెట్టింది.ఈ జేఈఎం సంస్థ పాకిస్తాన్ ఆధారితమైనది, ఇస్లామాబాద్‌లోని ఉగ్రవాద క్యాంపుల నుండి ఆపరేషన్లు నడుపుతుంది.మే 2025లో జరిగిన భారత పాక్ సంఘర్షణ (ఆపరేషన్ సింధూర్)లో భారత్ ఉగ్రవాద క్యాంపులపై మిస్సైల్ దాడులు చేసినప్పటికీ,మళ్ళీ ఢిల్లీ దాడికి తెగబడడంతో పాకిస్తాన్ వైఖరి మారదని చెప్పడానికి ఇదే నిదర్శనం.ఇలాంటి దాడులు కాశ్మీర్ విషయంపై రాజకీయ ఒత్తిడిని పెంచుతాయి.పాక్ ఐఎస్ఐ (ఇంటలిజెన్స్ ఏజెన్సీ) ఉగ్రవాదులకు ఆయుధాలు,శిక్షణ అందిస్తుందని భారత ఇంటలిజెన్స్ వర్గాలు ఆరోపిస్తున్నాయి.దీనిని బట్టి పరిశీలిస్తే పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలకు ఊతమిస్తూ భారత పౌరులను భయభ్రాంతులకు గురి చేయాలనే లక్ష్యంగా పనిచేస్తున్నట్టుగా తేటతెల్లమవుతుంది.

**రెండవది స్థానిక రాడికలైజేషన్ మరియు టెర్రర్ మాడ్యూల్స్ పై ఫోకస్.**

ఉగ్రవాదం కేవలం విదేశీ సపోర్ట్‌తో మాత్రమే జరగదు. స్థానిక యువతలో రాడికలైజేషన్ కీలకం .ఈ పేలుడులో ప్రధాన అనుమానిత ఉమర్ నబీ, ఫరీదాబాద్‌కు చెందినవాడు. అతడు 'ఇంట్రోవర్ట్'గా,క్రికెట్‌కు ఆసక్తి చూపేవాడని తెలుస్తుంది. కానీ,ఉగ్రవాద మాడ్యూల్‌లో చేరాడు.జమ్మూ కాశ్మీర్, గుజరాత్‌లో ఇటీవల వెలుగులోకి వచ్చిన మాడ్యూల్స్‌తో ఇతనికి లింక్ ఉందని,సోషల్ మీడియా, కొన్ని మసీదుల్లో జరిగే ప్రచారాల ద్వారా స్థానిక యువకులు రాడికలైజ్ అవుతున్నారని,ఆర్థిక ఇబ్బందులు,నిరుద్యోగం ఈ ప్రక్రియకు మరింత ఊతమిస్తున్నాయని పోలీసులు చెబుతున్నారు.భారత్‌లో ఉగ్రవాదం 2020 తర్వాత తగ్గినప్పటికీ,స్థానిక నెట్‌వర్క్‌లు ఇప్పటికీ సమస్యగానే ఉన్నాయని ఢిల్లీ ఘటన రుజువు చేస్తుంది.మూడవది దేశంలో ఎక్కడైనా సులభంగా అందుబాటులో ఉండే పేలుడు పదార్థాలు.ఏఎన్ఎఫ్ఓ వంటి పదార్థాలు గనులు, వ్యవసాయంలో ఉపయోగించే అమ్మోనియం నైట్రేట్‌తో తయారు చేయవచ్చు.ఇది చాలా చౌకగా దొరికే ప్రభావవంతమైనది కాబట్టి, ఉగ్రవాదులకు ఈజీగా అందుబాటులోకి వస్తుంది. ఓక్లహోమా బాంబింగ్ నుండి ఇటీవలి దాడుల వరకు ఏఎన్ఎఫ్ఓ పదార్థం యొక్క ఉపయోగం చూస్తే,ఇది భారతదేశంలో అత్యంత సమస్యగా పరిణమించింది. ఇలాంటి పదార్థాలపై నియంత్రణలు ఉన్నప్పటికీ,బ్లాక్ మార్కెట్ ద్వారా సులభంగా అందుబాటులోకి రావడం ఉగ్రవాదులకు మరింత ఊతమిస్తున్నట్లవుతుంది. నాలుగోవది భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరియు గ్లోబల్ ఇన్‌ఫ్లుయెన్స్ గా చెప్పుకోవాలి. 2025 మేలో జరిగిన భారతపాక్ సంఘర్షణ తర్వాత,రెండు దేశాల సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు పెరిగాయి.ఇటీవల పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లోనూ ఒక పేలుడు జరగడంతో,ఈ దాడులు ప్రాంతీయ కుట్రలో భాగమా అనే అనుమానాలు ఏర్పడ్డాయి.ఇజ్రాయెల్ వంటి దేశాలు భారత్‌కు మద్దతుగా నిలబడటం,గ్లోబల్ టెర్రర్ నెట్‌వర్క్‌ల ప్రభావాన్ని చూపిస్తోంది.కాశ్మీర్ విషయంపై భారత్ "టెర్రరిజం వర్సెస్ టెర్రరిస్ట్స్"విధానాన్ని మార్చడం ఈ సమస్యలకు గట్టి ప్రతిస్పందనగా కనిపిస్తుంది.ఈ పరిస్థితుల్లో భారత ప్రభుత్వం ఢిల్లీ బాంబ్ పేలుళ్లను సీరియస్ గా తీసుకున్నట్లు కనిపిస్తుంది. భారతదేశంలో ఉగ్రవాదాన్ని ఆకర్షించే మూలాలపై ప్రభుత్వం ఎన్ఐఏ స్పెషల్ ఫోర్సెస్‌తో దర్యాప్తు చేస్తోంది,మరిన్ని అరెస్టులు జరుగుతున్నాయి. భద్రతా చర్యలు పెంచాలంటే, రాడికలైజేషన్‌పై అవగాహన ప్రచారం విస్తృత పరచాలి. పాక్‌తో డిప్లొమసీ,పదార్థ నియంత్రణలు అవసరం కూడా ఉంది.ఈ పేలుడు ఒక హెచ్చరికగా పరిగణించి ఉగ్రవాదాన్ని పూర్తిగా అణచివేయాలంటే,ఉగ్ర మూలాలను కూకటివేళ్లతో సహా పెకిలించాలి.అప్పుడే దేశ ప్రజలకు భరోసా కలుగుతుంది.












## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు,ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp:
74369 39999

# విచారణలో విస్తుపోయే విషయాలు

## తరలింపులోనే పేలుడు.. డిసెంబర్ 6న దేశవ్యాప్త పేలుళ్ళకు భారీ కుట్ర

మహా ప్రత్యేకం

ఎర్రకోట బ్లాస్ట్ దేశాన్ని వణికించింది. ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో చోటు చేసుకున్న కారు పేలుడు ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ తలపెట్టిన అతిపెద్ద కుట్రలో భాగమని.. అయితే ఇది ప్రమాదవశాత్తు జరిగినట్లు దర్యాప్తు అధికారులు నిర్ధారించారు. ఇక ఈ ఘటనలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న డాక్టర్ ఉమర్ నబీ.. అసలు టార్గెట్ ఇప్పుడు కాదని.. డిసెంబర్ 6వ తేదీ అని తేలింది. 1996 డిసెంబర్ 6వ తేదీన ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో బాబ్రీ మసీదును కూల్చివేసిన రోజు సందర్భంగా.. ఈ ఏడాది డిసెంబర్ 6వ తేదీన భారీ మొత్తంలో పేలుళ్లకు పాల్పడేందుకు ప్లాన్ చేసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. అయితేఈ ప్లాన్‌లో భాగంగా పేలుడు పదార్థాలను తరలిస్తుండగా.. అనుకోకుండా ఈ పేలుడు జరిగినట్లు గుర్తించారు.

### చదువుల్లో టాపర్

జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాకు చెందిన 28 ఏళ్ల డాక్టర్ ఉమర్ నబీ.. చదువుల్లో టాపర్ అని తెలుస్తోంది. అయితే అతడు ఎప్పుడూ ఒంటరిగా ఉండేవాడని అధికారులు తెలిపారు. 2021లో డాక్టర్ ఉమర్ నబీ.. హర్యానాలోని ఫరీదాబాద్‌కు చెందిన ముజమ్మిల్ అహ్మద్ గనైతో కలిసి టర్కీకి వెళ్లిన తర్వాత అతడి జీవితం పూర్తిగా మారిపోయినట్లు విచారణలో



వెల్లడైంది. ఆ టర్కీ ట్రిప్‌లోనే వారికి జైషే మహమ్మద్ ఓవర్ గ్రౌండ్ వర్కర్స్‌తో పరిచయాలు ఏర్పడ్డాయని.. అప్పటి నుంచే డాక్టర్ ఉమర్ పూర్తిగా రాడికలైజేషన్‌కు గురైనట్లు తేలింది. టర్కీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత.. ఉమర్ నబీ, ముజమ్మిల్ అహ్మద్ గనై కలిసి అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్‌తో సహా పేలుడు పదార్థాలను అల్ ఫలా యూనివర్సిటీ ప్రాంగణం చుట్టూ నిల్వ చేయడం ప్రారంభించినట్లు తెలుస్తోంది.

### డిసెంబర్ 6 కుట్ర భగ్నం

డాక్టర్ ఉమర్ తన పేలుడు ప్లాన్‌ను డిసెంబర్ 6వ తేదీన (బాబ్రీ మసీదు కూల్చివేత వార్షికోత్సవం) లక్ష్యంగా చేసుకుని సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రణాళికలో భాగంగానే పేలుడు పదార్థాలను హ్యుందాయ్ ఐ20 కారులో ఉంచి తరలిస్తుండగా.. పొరపాటున ఈ పేలుడు సంభవించి.. అసలు గుట్టు బయటపడింది. డాక్టర్ ఉమర్ ఇంటర్నెట్ ఆధారంగా వెహికిల్ బేస్డ్ ఐఈడీని తయారు చేస్తున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పేలుడుకు ముందు 3 నెలల పాటు అందుబాటులో ఉండనని తన ఫ్రెండ్స్, ఫ్యామిలీకి చెప్పాడని.. దాని ద్వారా పేలుడు తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లాలని ఉమర్ భావించినట్లు తెలిసింది. ఇక శ్రీనగర్‌లో జైషే మహమ్మద్ పోస్టర్ల కేసులో డాక్టర్ ముజమ్మిల్ అరెస్టు కావడం.. సోమవారం రోజున హర్యానా ఫరీదాబాద్‌లో భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు టీవీల్లో వార్తలు రావడంతో ఉమర్ భయపడినట్లు తెలుస్తోంది. ఆ భయమే అతని డిసెంబర్ 6 ప్లాన్‌ను భగ్నం చేసినట్లు అధికారులు గుర్తిస్తున్నారు. పేలుడు జరిగిన సోమవారం రోజున సాయంత్రం ఢిల్లీలోని ఒక మసీదులో 3 గంటలు తలదాచుకున్న ఉమర్.. కారును తరలిస్తుండగా.. అందులో వెహికల్ బేస్డ్ ఐఈడీ పూర్తిగా తయారు చేయకపోవడంతో.. అది పేలిపోయినట్లు తెలుస్తోంది.

# గోల్డ్ మెడల్ అందుకున్న ఓరుగల్లు బిడ్డ కలకోల అనిల్




**వరంగల్ మహా;** వరంగల్ జిల్లాకు చెందిన కలకోల అనిల్ ను న్యూ ఢిల్లీలోని లా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వారు బంగారు పథకం తో సత్కరించింది. ఢిల్లీలోని ఇంటర్నేషనల్ లా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ లో అనిల్ ఎల్ ఎల్ ఎం చదువును పూర్తి చేశారు. ఈ సందర్భంగా తమ బిడ్డ అత్యున్నత స్థానానికి చేరుకొని గోల్డ్ మెడల్ సాధించినందుకు అనిల్ తల్లిదండ్రులైన కలకోల అశోక్ బాబు, తల్లి కలకోల రేణుక దంపతుల తో పాటు గ్రామస్తులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనిల్ చిన్నప్పటి నుండి ఎంతో కష్టపడి న్యాయవాది వృత్తిలో పేదవారికి ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తున్న తమ కుమారుని నిర్విరామ కృషికి దక్కిన గౌరవం అంటూ తల్లిదండ్రులు ఉద్విఘ్న భరితంగా మీడియాతో చెప్పారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ నవంబర్ 2025 న న్యూఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ అందుకున్నట్టు ఆయన తెలిపారు. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదంటూ ప్రతిభకు దక్కిన ఈ అరుదైన గౌరవాన్ని నేను మాటల్లో చెప్పలేనిది అంటూ సంతోషంతో పొంగిపోయారు. ఇది నా జీవితంలో మరిచిపోలేనిది అంటూ ఉద్వేగ భరితంగా మాట్లాడారు. ఈ నేపథ్యంలో అనిల్ స్నేహితులు, శ్రేయోభిలాషులు, ప్రజా సంఘాల తో పాటు సేవా సంస్థలు ఆయనకు సత్కారం చేయనున్నాయి. . ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్గా వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా సిపి రాధాకృష్ణన్, హర్యానా గవర్నర్ ప్రొఫెసర్ ఆషీమ్ కుమార్ ఘోష్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రులతో కలిసి వన దేవతలను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



**వరంగల్ మహా;** మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క లతో కలిసి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మేడారంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా మేడారంలో జరుగుతున్న ఆలయ పునర్నిర్మాణ పనులు సమ్మక్క సారలమ్మ గద్దెల ను పరిశీలించారు. అనంతరం సహచర మంత్రులతో కలిసి మంత్రి కొండా సురేఖ వనదేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులతో కలిసి కొండా సురేఖ మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా పనులు జరుగుతున్నాయని అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని, సుమారు 10 కోట్ల మంది భక్తులు దర్శనానికి వచ్చిన ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని ముఖ్యంగా ఆదివాసి పూజారుల ఆలోచనల అనుగుణంగానే పనులు జరుగుతున్నాయని మంత్రి సురేఖ వెల్లడించారు.

## నగరంలో ఏ.డి.బి ప్రతినిధుల పర్యటన

**ముంపు ప్రాంతాలు, నాలా స్థితిగతులను పరిశీలించిన ప్రతినిధుల బృందం**



**వరంగల్ హన్మకొండ మహా;** ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యం లో నగరం లో చాలా ప్రాంతాలు ముంపుకు గురయి భారీ ఆస్తి నష్టం జరిగిన నేపథ్యంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో పాటు ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ (ఏ డి బి) ప్రతినిధుల బృందం బుధవారం బల్దియా పరిధి హన్మకొండ లోని లష్కర్ సింగారం వరంగల్ పరిధి లోని ఖిలా వరంగల్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో నాలా స్థితి గతులను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఏ డి బి)ప్రతినిధి జితేంద్ర వరద ముంపు ప్రాంతాలలో ఎలాంటి చర్యలు చేపడితే ఉపయుక్తంగా ఉంటుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రపంచం లోని చాలా దేశాల్లో వరద ముంపు ప్రకృతి విపత్తులు జరిగినపుడు ఆర్థిక పురోగతి అందించడానికి కృషి చేస్తుందని, ఐదు, పది సం.ల కోసం చేపట్టాల్సిన చర్యలను ఏ డి బి స్థానిక సంస్థలకు సూచిస్తుందని, విపత్తుల ద్వారా దెబ్బతిన ప్రాంతాలను పునరుద్ధరించడం తో పాటు స్థానికులకు పునరావాసం కల్పించడానికి తగు చర్యలు చేపడుతుందని నాలా పక్కన నివాసం ఉంటున్న ప్రజలు వరదల వల్ల ఏవిధంగా ప్రభావితం అయ్యారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ( కుడా) మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశం లో బల్దియా, ఇరిగేషన్ , కుడా రెవిన్యూ విభాగాల అధికారులతో మాట్లాడి వరద వల్ల ప్రభావితం ఐన ప్రాంతాలు జరిగిన నష్టం తాలూకు సమాచారాన్ని అందుకు గల కారణాలను అడిగి తెలుసుకొని ఆయా విభాగాలు సమగ్ర సమాచారాన్ని అందించాలని వరదల వల్ల నష్టం తో పాటు ప్రజల ఉపాధి అవకాశాలు, జీవన ప్రమాణాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని ఇందుకోసం అన్ని అంశాలు పరిగణ లోకి తీసుకొని ఏ డి బి ద్వారా తగు చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఇరిగేషన్ డి ఈ లు హర్షవర్ధన్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నివారణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి




**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా నార్కోటిక్ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాదక ద్రవ్యాల రవాణా నియంత్రణ నివారణ పట్ల అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీల, ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల విక్రయ దారులను కనిపెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో స్ఫూర్తి కార్యక్రమంలో నార్కోటిక్ అధికారులను భాగస్వాములను చేసి విద్యార్థిని విద్యార్థులకు అవేర్నెస్ కల్పించాలని సూచించారు. ప్రస్తుత విద్యార్థులు రేపటి బావిభారత పౌరులుగా తీర్చిదిద్దుటకు విద్యాలయాలు, సమాజం మంచి మార్గం నిర్దేశకాలు అవ్వాలని, అందుకు సంబంధిత శాఖల అధికారులు,టీచర్లు,తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని వారి రోజువారి దినచర్య ఆధారంగా వారి ప్రజ్ఞను అంచనావేసి వారిని భవిష్యత్ తరాలకు. వారసులు గా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ట్రస్పోర్ట్ శాఖలు రైల్వే ,బస్సు స్టాండ్స్ ఏరియాలను తరచూ పోలీసులు పెట్రోలింగ్ చేసినట్లు అయితే మత్తు పదార్థాల నివారణ అరికట్టవచ్చున్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణా పై పెట్రోలింగ్ చేయాలని ,స్కూల్స్కాలేజీల లో కూడా తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ సక్వాల్ సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వరంగల్ శుభం, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏసీపి నరసయ్య, బి రమేష్ చందర్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ భరత్ కుమార్ సైకాలజిస్ట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన స్టేట్ ఫైనాన్స్ కమీషన్ చైర్మన్



**ఆదిలాబాద్, మహా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ఆదిలాబాద్ లో పర్యటించారు.బుధవారం ఉదయం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ఆయన సందర్శించారు.స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కమీషన్ చైర్మన్ హోదాలో తొలిసారిగా వచ్చిన ఆయనను శాలువాలతో సత్కరించారు. అంతకు ముందు స్థానిక పెన్ గంగా అతిథి గృహం వద్ద కూడా కాంగ్రెస్ నాయకులు ఆయనకు స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోక గణేష్ రెడ్డి, గిమ్మ సంతోష్ రావు,కొండ గంగాధర్, ఎంఏ షకీల్ ,డేరా కృష్ణారెడ్డి , ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.



## తాడిగూడ ప్రజల శ్రమదానం

**కొమురం భీం ఆసిఫాబాద్ మహా :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని చింతకర్ర పంచాయతీ తాడిగూడ గ్రామ ప్రజలు స్వయంగా శ్రమదానంతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టారు. చింతకర్ర-కిషన్ నాయక్ తండా-తాడిగూడ-గిరిజన గ్రామాలను కలిపే మట్టి రహదారి గుంతల మయంగా మారడంతో వాహన రాకపోకలు తీవ్రంగా అంతరాయమయ్యాయి.సుమారు మూడు కిలోమీటర్ల మేర రోడ్డును మట్టి వేసి, చెట్ల కొమ్మలను తొలగించి ప్రజలే సవరించారు. ప్రతీ వర్షాకాలం రాగానే రహదారి దెబ్బతింటుందని, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. తామే శ్రమదానంతో సరి చేసుకోవాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.2017లో ఈ రహదారికి 220.50 కోట్లతో బీటీ రోడ్డు ప్రాజెక్టు మంజూరైనప్పటికీ, అటవీ శాఖ అనుమతులు ఆలస్యం కావడంతో పనులు నిలిచిపోయాయి. మూడు దశాబ్దాలుగా రోడ్డు సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, కనీసం ఈ ఏడాదైనా ప్రభుత్వం వెంటనే బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## బోథ్‌లో ప్రోటోకాల్ రగడ

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం లో ప్రోటోకాల్ రగడ ఉద్రిక్త పరిస్థితికి దారి తీసింది. బుధవారం బోథ్ మండల కేంద్రం లో రెండు మండలాలకు సంబంధించిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ కు చెందిన అనిల్ జాదవ్ పంపిణీ చేసారు. అయితే ప్రోటోకాల్ కు విరుద్ధంగా బీఆర్ఎస్ నాయకులైన మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచ్ లను వేదిక పై కూర్చోబెట్టడాన్ని కాంగ్రెస్ నాయకులు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ తప్పు బట్టారు. ఇదే విషయాన్ని అధికారులను అడగగా బిఆర్ఎస్ నాయకులు గొడవకు దిగారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ప్రోటోకాల్ అర్హత లేని బిఆర్ఎస్ నాయకులను వేదిక పైనుండి దింపి వేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేసారు. వారు స్టేజీ దిగక పోవడంతో కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్ తో కలిసి రోడ్డుపై ధర్నా కు దిగారు. చివరికి పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాల పై కేసులు నమోదు చేసారు.



**ప్లాస్టిక్, పొడి వ్యర్థాల నిర్వహణ లో బల్దియాను**

## భాగస్వామ్యం చేయండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వరంగల్ మహా;** ప్లాస్టిక్, పొడి వ్యర్థాల నిర్వహణ లో బల్దియాను భాగస్వామ్యం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కమిషనర్ ఛాంబర్ లో ఐ టి సి వావ్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లోకమిషనర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్, డ్రై వేస్ట్ నిర్వహణలో బల్దియా ను భాగస్వామ్యం చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని 5+1 ఫార్ములా లో భాగం గా నగరం లో ఐదు రోజులు తడి చెత్త సేకరణ ఒకరోజు పొడి చెత్త సేకరణ జరపడానికి గల అవకాశాలను పరిశీలించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఐ టి సి వావ్ ఏం డి ఉమాకాంత్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఐటీసీ వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందజేత

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల, మహా :** ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు ద్వారా ప్రమాద భీమా పథకంలో ప్రీమియం చెల్లించిన లబ్ధిదారుడి కుటుంబానికి 10 లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును అందజేసినట్లు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఛాంబర్ లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, పోస్టల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ లతో కలిసి ప్రమాద బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతాదారుడు అందె విజయ్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లో 520 రూపాయలు ప్రమాద బీమా పాలసీ తీసుకున్నారని వెల్లడించారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో అతను మరణించారని పేర్కొన్నారు. తపాలా కార్యాలయం, టాటా గ్రూప్ ఆక్సిడెంటల్ గార్డ్ క్లెయిమ్ సెటిల్ కాగా బాధిత కుటుంబానికి ప్రమాద భీమా చెక్కు అందజేయడం జరిగిందని చెప్పారు. జిల్లాలో ఈ పథకంలో 20 వేల మంది పాలసీ తీసుకున్నారని, ప్రజలు పోస్టల్ లో ప్రమాద భీమా, పి.ఎం.జె.జె.బి.వై., సుకన్య ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్ పి వి ఎస్ ఎన్ కుమారి, ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ వై రమేష్. పోస్టల్ మేనేజర్ సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

# చలికి గజగజ



**సిర్పూర్ మహా :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అంతటా చలికాలం తన ప్రభావాన్ని చూపిస్తోంది. తెల్లవారుజామున మంచుతో కప్పబడిన పొలాలు, వణికిస్తున్న చల్లని గాలులు, పొగమంచులో కనిపించని మార్గాలు చలి తీవ్రతను చాటి చెబుతున్నాయి. గత రెండు రోజులుగా జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు పడిపోయాయి. ముఖ్యంగా కెరమేరి, జైనూర్, సిర్పూర్ (టి), కాగజ్‌నగర్, వాంకిడి మండలాల్లో ఉదయాన్నే మంచు దుప్పటి కప్పినట్టుగా దృశ్యాలు కనిపిస్తున్నాయి. రైతులు ఉదయం పొలాలకు వెళ్ళే పరిస్థితి లేకపోగా, పాఠశాలకు వెళ్తున్న చిన్నారులు చలి కారణంగా వణికిపోతున్నారు.తీవ్ర చలికి వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతుండటంతో వైద్యులు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. చల్లని గాలుల కారణంగా జలుబు, దగ్గు, జ్వరం వంటి వ్యాధులు విస్తరిస్తాయని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు.మరోవైపు చలి బారినుండి ఉపశమనం పొందేందుకు గ్రామాల్లో ప్రజలు చలి మంటలు వేసుకుంటున్నారు. వేకువ జామున,రాత్రి సమయాల్లో బయటకు వెళ్ళేటప్పుడు మంకీ క్యాప్స్, స్వెట్టర్లు ధరించాలి. రానున్నరోజుల్లో కొమురం భీం జిల్లాలో ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోయే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## పల్లె ప్రగతికి ఉప ప్రణాళిక నిధులు వరం

**మార్కెట్ కమిటీ చైర్మన్**



**జైనూర్ ,మహా :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని మారుమూల దళిత బస్తీల ప్రగతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎస్ సీ, ఎస్ టీ ఉప ప్రణాళిక నిధులు వరంగా మారాయని జైనూర్ వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు అన్నారు. బుధవారం మండలం లోని రామ్ నాయక్ తాండ గ్రామపంచాయతీ లోని ఎస్ సీ కాలనీ ను సందర్శించి ఎస్ సీ ఉప ప్రణాళిక నిధుల ద్వారా కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానిక మండల నాయకులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో రూ. 15 లక్షల తో చేపట్టిన మురుగు కాలువలు, అంతర్గత సిమెంట్ రహదారుల నిర్మాణాలను కలియ తిరుగుతూ పరిశీలించారు. పది కాలాల పాటు పనులు నాణ్యతగా ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు. ఎస్ సీ ఉప ప్రణాళిక నిధుల తో పాటు ఈ ఏడాది మునుపెన్నడూ లేని విధంగా ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అంతర్గత సిమెంట్ రహదారుల నిర్మాణానికి రూ. 30 లక్షలు మంజూరు కావడం గ్రామాల్లో పనులు సకాలంలో పూర్తి కావడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించారు.ఇంటి లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి బిల్లులు ఇతరాత్ర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముఖీద్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్ యాదవ్, మాజీ సర్పంచులు రాథోడ్ రాందాస్, జాదవ్ ధర్మసింగ్, నాయకులు మెస్రం అంబాజీ, పెందుర్ ప్రకాష్, ధరం పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య స్పష్టం**




**ఆదిలాబాద్ మహా :** ప్రతి రూపాయిని ప్రజా ప్రయోజనానికి వినియోగించాలని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. స్థానిక సంస్థల ఆర్థిక స్థితి బలోపేతం కావడం ద్వారానే గ్రామీణాభివృద్ధి వేగవంతమవుతుందని ఆయన అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కమిషన్ సభ్యుడు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి వేగవంతం కావాలంటే స్థానిక సంస్థల ఆర్థిక స్థితి బలోపేతం కావడం అత్యవసరమని తెలిపారు. నిధుల వినియోగం పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని, పంచాయతీలు, మున్సిపాలిటీలు ప్రజల ప్రాధమిక అవసరాలపై దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర నిధుల ద్వారా గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలన్నారు. ప్రజాస్వామ్యం ఫలాలు సామాన్య ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనానికి వినియోగించబడాలని పేర్కొన్నారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య పరిశ్రమ, అటవీ, చిన్నతరహా పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, మహిళా, శిశు సంక్షేమం వంటి రంగాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పునాదులని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో, సమగ్ర ప్రణాళికతో పనిచేస్తే స్థిరమైన గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. అనంతరం ఉమ్మడి జిల్లా పరిధిలోని పంచాయతీల ఆదాయం, వ్యయాల స్థితి, పన్నుల వసూళ్లు, నిధుల వినియోగం, పేదరిక నిర్మూలన, గ్రామీణ గృహనిర్మాణం, విద్యుత్, తాగునీటి సరఫరా, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలు అందజేశారు. చిరరగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సభ్యుడు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవిలను అధికారులు శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు సోమ రాజేశ్వర్, ఫైజాన్ అహ్మద్, దీపక్ తివారి, ఆర్డీఓ స్రవంతి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జంక్షన్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**వరంగల్ మహా;** గ్రేటర్ వరంగల్ మహా నగరంలో గల జంక్షన్ల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి అందుకు సంబంధించిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరం లో నూతనంగా ఉర్సు గుట్ట, హన్మకొండ చౌరస్తా, సెంట్రల్ లైబ్రరీ ప్రాంతాల్లో జంక్షన్ లు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో బుధవారం మేయర్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగర పరిధి లో జంక్షన్ల ఏర్పాటు కు అనుమతులు మంజూరు ఐన నేపథ్యం లో క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన కోసం సందర్శించడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ఈ సత్యనారాయణ, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈఈ సంతోష్ బాబు, డిఈ రంగారావు, తదితరులు, పాల్గొన్నారు.

## గుర్తు తెలియని శవం లభ్యం

**హన్మకొండ మహా;** తేది 12112025 మధ్యాహ్నం రెండు గంటలకు హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారం గ్రామా శివారు లోని రజక సంఘం స్మశాన వాటిక దగ్గర, నాగారం గ్రామా చెరువు ఇన్వాల్వ్ వాటర్ లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి అందదా వయస్సు 25 సంవత్సరాల యువకుడు చనిపోయి ఉన్నాడు. అతను నలుపు రంగులో ఉండి, ఎత్తు అందజా 5.6 అడుగులు ఉన్నాడని నలుపు రంగు జీన్స్ ప్యాంటు, నలుపు రంగు టీషర్టు దరించి ఉన్నాడు. అతని చాతి పై సంతోష్ కమల అనే టాటూ ఉన్నదని కుడి చెయ్యి పై, మెడ ఎడమ వైపు టాటూలు ఉన్నాయని ఎడమ చెవి కి కమ్మ, మెడలో వెండి గొలుసు ధరించి ఉన్నాడు. ఈయన చుట్టూ చేపలు పట్టినట్టుగా గాలాలు, ఒక సంచి లో చేపలు ఉన్నాయి. కావున ఆచూకి తెలిసిన వారు హసన్పర్తి పోలీస్ స్టేషన్లో గాని లేదా ఈ కింది నెంబర్ల 8712685124, 8712685098 లలో సంప్రదించగలరని ఇన్స్పెక్టర్ వి చేరాలు ఓ ప్రకటనలో తెలిపారు.



## డిజిపి చేతుల మీదుగా పోలీస్ పిఆర్ఓకు ప్రశంస పత్రం

**హన్మకొండ మహా;** తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ పి.ఆర్.ఓ లకు హైదరాబాద్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పి. ఆర్. ఓ శిక్షణ శిబిరంలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు చెందిన పి.ఆర్.ఓ మన్నవ మోహన కృష్ణను అభినందిస్తూ తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజీ యం రమేష్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.



## హన్మకొండ రాంనగర్ లో దొంగల భీభత్సం

**తాళం వేసిన ఇంట్లో చోరీ..**

**కేసు నమోదు దర్యాప్తు చేపట్టిన సుబేదారి పోలీసులు**

**హన్మకొండ మహా;** హనుమకొండ రాంనగర్ ప్రాంతంలో దొంగల ముఠా బీభత్సం సృష్టించింది. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు యత్నించిన ఘటన హనుమకొండ రాం నగర్ లో బుధవారం చోటుచేసుకుంది. రాంనగర్ నివాసి అయిన మూడు ఎడ్ల కుమార్ స్వామి రైల్వే ఉద్యోగి కాగా, ఆయన భార్య రజిత అంగన్‌వాడీ టీచర్. ఎప్పటిలాగే ఉదయం 9 గంటలకు ఇద్దరూ డ్యూటీకి వెళ్లగా, సాయంత్రం 6 గంటలకు ఇంటికి చేరుకున్న రజిత తాళం పగలగొట్టబడినట్లు గమనించి వెంటనే సుబేదారి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ క్లూస్ టీం తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. చోరీకి సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇళ్ల వద్ద, అలాగే కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# వృద్ధుల సంరక్షణకు టీసీఎస్ ఏఐ పరిష్కారం




అనేక సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అందించే దిగ్గజ ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్).. మరో క్లిష్టమైన సామాజిక సమస్యకు ఐటీ పరిష్కారాన్ని అందించేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా యూరప్‌లోనే అతిపెద్ద స్వతంత్ర పరిశోధనాభివృద్ధి సంస్థ సింటెఫ్‌తో చేతులు కలిపింది. ప్రస్తుత రోజుల్లో వయసు పైబడిన పెద్దవారిని చూసుకోవడం అనేది పెద్ద సమస్యగా మారింది. పిల్లలు తమ ఉద్యోగాలు, వృత్తి రీత్యా ఎక్కడో ఉంటున్నారు. దీంతో వయసు మళ్లిన వృద్ధులు ఇంట్లో ఒంటరిగానే జీవిస్తున్నారు. ఈ క్రమంలో తమను పట్టించుకునే వారు లేరని ఇలు పెద్దవారు, తమవారి బాగోగులను పర్యవేక్షించే అవకాశం ఉండటం లేదని వారి పిల్లలు మథనపడుతుంటారు. ఈ సమస్యకు సులువైన పరిష్కారాన్ని అందిస్తూ.. వృద్ధుల సంరక్షణను సరికొత్తగా మార్చే లక్ష్యంతో కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి టీసీఎస్.. యూరప్‌లోని అతిపెద్ద స్వతంత్ర పరిశోధనా సంస్థలలో ఒకటైన సింటెఫ్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం సింటెఫ్ స్మార్ట్ ఇన్‌క్లూజివ్ లివింగ్ ఎన్విరాన్మెంట్స్ (SMILE) ప్రాజెక్ట్ ను ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి పెడుతుంది. ఇది ఏఐ, సెన్సార్లు, డేటా అనలిటిక్స్ సాయంతో ఇళ్లలో వృద్ధుల సంరక్షణను, పర్యవేక్షించడానికి, సహకారం ఇవ్వడానికి ఏఐ, సెన్సార్లు, డేటా అనలిటిక్స్‌ను ఏకీకృతం చేస్తుంది. ఒంటరిగా ఉంటూ వృద్ధాప్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నవారు దూరంగా ఉన్న తమ కుటుంబ సభ్యులు, సంరక్షకులు, తమ ఇతర వయోవృద్ధులతో ఎప్పటికప్పుడు అనుసంధానమై ఉంటూ ఇంట్లో తమంతట తాము స్వతంత్రంగా, సురక్షితంగా జీవించేందుకు సహకారం అందించేలా స్మైల్ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించారు. స్మార్ట్ టెక్నాలజీలను ఉపయోగించి, ఇది రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. రానున్న ఆరోగ్య సమస్యలను గుర్తించి సకాలంలో సంరక్షకులకు సమాచారం అందిస్తుంది.

# స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో ఈ బ్రాండ్‌దే హవా

భాతర స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో చైనా బ్రాండ్ వివో తన ఆధిపత్యాన్ని చాటుకుంటోంది. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో మొత్తం స్మార్ట్‌ఫోన్ షిప్‌మెంట్లలో (రవాణా) 18.3 శాతం వాటాతో వివో మొదటి స్థానాన్ని కాపాడుకుంది. ఒప్పో 13.9 శాతం, శామ్‌సంగ్ 12.6 శాతం, యాపిల్ 10.4 శాతం, రియల్‌మీ 9.8 శాతం, షావోమీ 9.2 శాతం చొప్పున మార్కెట్ వాటా కలిగి ఉన్నాయి. వన్‌ప్లస్ షిప్‌మెంట్‌లు ఇదే కాలంలో 30.5 శాతం తగ్గాయి. మోటరోలా 52 శాతం వృద్ధిని నమోదు చేసింది. మార్కెట్ పరిశోధనా సంస్థ ఐడీసీ డేటా ప్రకారం.. సెప్టెంబర్ త్రైమాసికంలో భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 4.8 శాతం వృద్ధితో 4.8 కోట్ల యూనిట్లకు చేరుకుంది. యాపిల్ సంస్థ 50 లక్షల ఐఫోన్లను రవాణా చేసింది. ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల మార్కెట్‌లో 43.3 శాతం వృద్ధి నమోదైంది. ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల వాటా మొత్తం ఫోన్లలో 4 శాతం నుంచి 6 శాతానికి పెరిగింది. ఇందులో 70 శాతం ఐఫోన్ 16, 15, 17 మోడళ్లున్నాయి. ప్రీమియం స్మార్ట్‌ఫోన్లలో 66 శాతం మార్కెట్ వాటాతో యాపిల్ టాప్‌లో ఉంది. శామ్‌సంగ్ 31 శాతం వాటాతో తర్వాతి స్థానంలో నిలిచింది.



# పదేళ్లలో ఇండియాలో ఇంధన డిమాండ్ పీక్..



## ఐఈఏ నివేదిక

ప్రపంచంలోనే 2035 నాటికి భారతదేశంలో అత్యధికంగా ఇంధన డిమాండ్ నెలకొంటుందని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (IEA) విడుదల చేసిన 'వరల్డ్ ఎనర్జీ అవుట్‌లుక్ 2025' నివేదిక వెల్లడించింది. ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకోవడం, వేగవంతమైన పట్టణీకరణ, మధ్యతరగతి జనాభా పెరుగుదల కారణంగా దేశ ఇంధన డిమాండ్‌లో గణనీయమైన పెరుగుదల నమోదవుతుందని నివేదిక పేర్కొంది.

**చమురు డిమాండ్‌లో కీలక పాత్ర**

గత దశాబ్ద కాలంలో చమురు డిమాండ్ వృద్ధిలో చైనా 75% వాటాను కలిగి ఉండగా, ఈ పరిస్థితి మారుతోందని ఐఈఏ తెలిపింది. రాబోయే దశాబ్దంలో ప్రపంచ చమురు డిమాండ్ వృద్ధికి భారత్ నాయకత్వం వహిస్తుంది. ఇండియా చమురు వినియోగం 2024లో రోజుకు సగటున 5.5 డాలర్లుగా ఉండేది. 2035 నాటికి ఇది 8 డాలర్లకు పెరుగుతుందని అంచనా. కార్ల కొనుగోలు వేగంగా పెరగడం, ప్లాస్టిక్స్, రసాయనాలు, విమానయానానికి పెరుగుతున్న డిమాండ్ ఇందుకు కారణం.

**వేగవంతమైన ఆర్థిక, విద్యుత్ వృద్ధి**

2035 నాటికి భారతదేశంలో జీడీపీ సగటున 6.1% చొప్పున పెరుగుతుంది. ఇది ఇతర ప్రధాన దేశాల కంటే ఎక్కువ. 2035 నాటికి భారతదేశ తలసరి జీడీపీ ప్రస్తుత గణాంకాల కంటే 75% అధికంగా ఉంటుంది. గృహాల్లో ఎయిర్ కండీషనర్లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాల వాడకం పెరుగుతున్న కారణంగా విద్యుత్ డిమాండ్ 80% అధికమవుతుంది.

# రాష్ట్రాలు సకాలంలో ప్రోత్సాహకాలు ఇవ్వాలి

## కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్



రాష్ట్ర ప్రభుత్వాలు పలు పరిశ్రమలకు హామీ ఇచ్చిన మేరకు ప్రోత్సాహకాలను సకాలంలో మంజూరు చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ కోరారు. కొన్ని రాష్ట్రాలు ప్రోత్సాహకాలు ప్రకటించి, వాటిని సకాలంలో ఇవ్వకపోవడం పట్ల పలు రంగాల నుంచి ఆందోళన వ్యక్తమైనట్టు చెప్పారు. కార్మికులు, దుకాణాలు/వాణిజ్య సంస్థలకు సంబంధించిన చట్టాలను సరళతరం చేయాలని కోరారు. తద్వారా మరిన్ని పెట్టుబడులను ఆకర్షించొచ్చన్నారు. రాష్ట్రాల వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రులను ఉద్దేశించి మంత్రి గోయల్ మాట్లాడారు. నాణ్యమైన ఉత్పత్తుల తయారీ, సుస్థిర విధానాలను పాటించే దిశగా పరిశ్రమలకు అవగాహన కల్పించాలని సూచించారు. నాణ్యత నియంత్రణ చట్టాలను అనుసరించాల్సిన ప్రాధాన్యతను గుర్తు చేశారు.

### వైద్య చికిత్సల కోసం వీసా ఆన్ అరైవల్

యూఎస్, యూరప్ దేశాల నుంచి వైద్య చికిత్సల కోసం భారత్‌కు వచ్చే వారికి వెంటనే వీసా మంజూరు (వీసా ఆన్ అరైవల్)ను పరిశీలిస్తున్నట్టు మంత్రి పియూష్ గోయల్ తెలిపారు. ఇదొక మంచి ఆలోచన అని సీఐఐ వార్షిక కార్యక్రమంలో భాగంగా పేర్కొన్నారు. ఇప్పటికే పలు దేశాల వారికి వీసా ఆన్ అరైవల్ మంజూరు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు.

### ప్రపంచ స్థాయి రేటింగ్ వ్యవస్థ

2047 నాటికి వికసిత్ భారత్ సాధనలో భాగంగా మనకంటూ బలమైన, విశ్వసనీయమైన, ప్రపంచ స్థాయి రేటింగ్ సంస్థ ఉండాలన్నది తమ లక్ష్యమని మంత్రి గోయల్ చెప్పారు. వృద్ధి క్రమంలో రేటింగ్ ఏజెన్సీలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్‌మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. ఐటీ, ఆటో స్టాక్స్ లో బలమైన లాభాల కారణంగా భారత బెంచ్ మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ ఎగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 595.19 పాయింట్లు లేదా 0.71 శాతం పెరిగి 84,466.51 వద్ద, నిఫ్టీ 50 సూచీ 180.85 పాయింట్లు లేదా 0.7 శాతం పెరిగి 25,875.80 వద్ద ముగిసింది. బీఎస్ఈలో ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ టాప్ గెయినర్స్‌గా ఉండగా, టాటా స్టీల్, టాటా మోటార్స్ పీవీ, బీఈఎల్ ప్రధాన వెనుకబడివాటిలో ఉన్నాయి. ఇక ఎన్ఎస్ఈ విషయానికి వస్తే ఏషియన్ పెయింట్స్, అదానీ ఎంట్, టెక్ మహీంద్రా టాప్ గెయినర్స్ కాగా టాటా మోటార్స్ పీవీ, టాటా మోటార్స్ సీవీ, టాటా స్టీల్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి. బెంచ్‌మార్క్‌తోపాటు విస్తృత సూచీలు కూడా లాభపడ్డాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 0.79 శాతం లాభపడగా, స్మాల్ క్యాప్ 0.82 శాతం లాభపడింది. రంగాలవారీగా 2.04 శాతం లాభంతో నిఫ్టీ ఐటీ టాప్ గెయినర్‌గా ఉంది. ఇక నిఫ్టీ ఆటో 1.24 శాతం, ఫార్మా 1 శాతం లాభపడ్డాయి.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# చైనాలో కలకలం..

## భారీ శబ్ధంతో కుప్పకూలిన బ్రిడ్జి



చైనాలో ఇంజినీరింగ్ వైఫల్యం బట్టబయలైంది. చైనాటిబెట్‌ను కలిపెందుకూ ఇటీవలే ప్రారంభించిన హాంగ్ కీ బ్రిడ్జి అకస్మాత్తుగా కూలిపోయింది. చైనా సియాచిన్ ప్రావిన్స్‌లో నిర్మించిన ఈ బ్రిడ్జి 758 మీటర్ల పొడవైంది. వంతెన కూలడానికి గల కారణాలు తెలవాల్సి ఉంది. చైనా సియాచిన్ ప్రావిన్స్ లో టిబెట్ చైనాను కలుపుతూ నిర్మించిన హాంగ్ కీ బ్రిడ్జిని కొద్దిరోజుల కిందటే ప్రారంభించారు. కాగా మంగళవారం ఉదయం సమయంలో బ్రిడ్జి ప్రారంభంలోని భాగం కుప్పకూలింది. ప్రమాద సమయంలో వంతెనపైనుంచి వాహనాలు ఏమి వెళ్లకపోవడం, అక్కడ ప్రజలెవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే వంతెన కూలడానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. 758 మీటర్ల పొడవైన ఈ వంతెన సెంట్రల్ చైనాను టిబెట్ తో కలుపుతుంది. వంతెన కూలిన సమయంలో భారీగా శిథిలాలు నదిలో పడిపోయి పెద్ద ఎత్తున వ్యర్థాలు పైకి లేచాయి. ఈ చిత్రాలు సామాజిక మాధ్యమాలలో ప్రస్తుతం వైరల్ గా మారాయి. ఇండస్ట్రీయల్ సెక్టర్ లో తామెప్పుడూ ముందుంటాం అనే చెప్పుకునే డ్రాగన్ దేశంలో ఇంత పెద్ద వంతెన నిర్మించిన కొద్ది రోజుల్లోనే కూలిపోవడం ఏంటని నెటిజన్స్ చర్చించుకుంటున్నారు.

# టారిఫ్‌లను కొంత తగ్గిస్తాం : ట్రంప్ కొత్త హింట్

## టారిఫ్‌లను కొంత తగ్గిస్తాం : అమెరికా అధ్యక్షుడు ట్రంప్

## ఒప్పందానికి సమీపంలో భారత్



**వాషింగ్టన్:** భారత్‌తో న్యాయబద్ధమైన వాణిజ్య ఒప్పందం అతి సమీపంలో ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం ఓకే అయిన పక్షంలో భారత్ వస్తువులపై కొంతమేర టారిఫ్‌లను తగ్గిస్తామన్నారు. అయితే, భారత్‌తో కుదరబోయే ఒప్పందం, గతంలో వాటికంటే భిన్నంగా ఉంటుందన్నారు. 'ప్రస్తుతానికి వాళ్లు నన్ను ఇష్టపడటం లేదు. ఒప్పందం కుదిరితే మళ్లీ నన్ను తిరిగి ప్రేమిస్తారు'అని వ్యాఖ్యానించిన ట్రంప్ ఇతర వివరాలను వెల్లడించలేదు. రెండు వారాల వ్యవధిలో ట్రంప్ ఇలాంటి ప్రకటన చేయడం ఇది రెండోసారి. భారత్‌తో ద్వైపాక్షిక ఒప్పందం అతిత్వరలోనే కుదరనుందంటూ ఇటీవల ట్రంప్ ప్రకటించడం తెల్సిందే. అయితే, తాజాగా ఆయన చేసిన ప్రకటన ఎప్పటి మాదిరిగానే అతిశయోక్తా?, లేక ఒప్పందం కోసం రెండు పక్షాల మధ్య జరుగుతున్న చర్చల్లో నిజంగానే పురోగతి ఉందా?అనేది స్పష్టం కావాల్సి ఉంది. భారత్‌లో రాయబారిగా నియమితులవనున్న సెర్గియో గోర్‌తో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రమాణం చేయించారు. వైట్ హౌస్ ఓవల్ ఆఫీసులో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రంప్ పైవ్యాఖ్యలు చేశారు. 'చర్చల్లో వాళ్లు(భారత్) సిద్ధహస్తులు. సెర్గియో, వీలైతే ఈ విషయం నువ్వు చూసుకో'అని పేర్కొన్నారు. అదేవిధంగా, రష్యా ఆయిల్‌ను కొంటున్నందునే భారత్‌పై అత్యధికంగా టారిఫ్‌లు వేశామన్నారు. వాణిజ్య ఒప్పందం కుదిరిన పక్షంలో టారిఫ్‌లను కొంతమేర తగ్గిస్తామని చెప్పారు. ఇదే సమయంలో గత అధ్యక్షుడు బైడెన్‌పై పాత ధోరణిలోనే విమర్శలు గుప్పించారు. 'బైడెన్‌కు భారత్ గురించి తెలియదు. అతడికి అసలేమీ తెలియదు. ఇప్పుడు మేం ఏం చేస్తున్నామో చూడండి'అంటూ బడాయిగా మాట్లాడారు

# మూడేళ్ల తర్వాత బెంగాల్ మాజీ మంత్రికి బెయిల్

**కోల్‌కతా:** స్కూల్ సిబ్బంది నియామకాల్లో అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై అరెస్టయిన పశ్చిమ బెంగాల్ మాజీ విద్యాశాఖ మంత్రి పార్థ ఛటర్జీ ఎట్టకేలకు బెయిల్ లభించింది. మంగళవారం ఆయన అలీపూర్ జైలు నుంచి విడుదలయ్యారు. 2016లో చేపట్టిన స్కూళ్లలో బోధనేతర సిబ్బంది నియామకాల్లో అవకతవకలకు పాల్పడినట్లు ఛటర్జీపై అభియోగాలు వచ్చాయి. దీంతో, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు 2022 జూలై 23న అరెస్ట్ చేశారు. అనారోగ్యానికి గురైన ఆయన్ను అధికారులు ఏప్రిల్‌లో ముకుందాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అప్పటి నుంచి ఆయన అక్కడే చికిత్స పొందుతున్నారు. సోమవారం ఈ కేసు విచారణ చేపట్టిన సీబీఐ కోర్టు మొత్తం 8 మంది సాక్షుల వాంగ్మూలాల నమోదు పూర్తయినందున ఆయనకు బెయల్ ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ మేరకు కోర్టు ఆదేశాలు వెలువడటంతో ప్రెసిడెన్సీ జైలు అధికారులు ఛటర్జీని విడుదల చేశారు. సాక్షుల వాంగ్మూలాల నమోదు పూర్తయితే పార్థ ఛటర్జీకి బెయిలివ్వవచ్చునంటూ ఆగస్ట్ 18వ తేదీన సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతకుముందే, ఛటర్జీకి ఈడీ కేసుల్లో బెయిల్ మంజూరైంది. ఆయన్ను మరే లాభదాయక పదవుల్లో నియమించరాదనే షరతుతో కలకత్తా హైకోర్టు సెప్టెంబర్ 26న బెయిల్‌కు పచ్చజెండా ఊపింది. బెయిల్‌పై పార్థ ఛటర్జీ విడుదలవడంతో కోల్‌కతాలోని ఆయన నివాసం వద్ద టీఎంసీ కార్యకర్తలు హడావుడి చేశారు.

# నిర్మలా సీతారామన్ సంతకం ఫోర్జరీ చేసి.. 99లక్షల కాజేశారు



**పూణే:** హలో మేడం.. మేం 'డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీ' నుంచి మాట్లాడుతున్నాం. మీరు ఆధార్‌కు లింక్ చేసిన ఫోన్ నంబర్ ద్వారా నిబంధనలకు విరుద్ధంగా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. మిమ్మల్ని అరెస్ట్ చేస్తాం" అంటూ అరెస్టు వారెంట్ పంపించారు. లెటర్‌పై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంతకం ఉండటంతో బాధితురాలు నమ్మింది. ఆ తర్వాత ఫోన్ చేసిన వ్యక్తి రూ.99 లక్షలు అడిగాడు. భయంతో బాధితురాలు ఆ మొత్తాన్ని చెప్పిన బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేసింది. అనంతరం అదే నంబర్‌కు కాల్ చేయగా..ఫోన్‌లు స్విచ్ ఆఫ్ అయినట్లు గుర్తించింది. తాను మోసపోయినట్లు గ్రహించిన ఆమె వెంటనే పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సైబర్ నేరస్తులు ఇప్పుడు కొత్త పంథాను ఎంచుకున్నారు. ఓటీపీలు షేర్ చేయొద్దంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రచారంతో ప్రజల్లో అవగాహన పెరగడంతో, సైబర్ మోసగాళ్లు నకిలీ అరెస్ట్ వారెంట్‌లు, అధికార ముద్రలు, ప్రముఖుల సంతకాలను ఉపయోగిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. తాజా ఘటన అక్టోబర్ చివరి వారంలో పూణేలోని కొత్రుడ్ ప్రాంతంలో చోటుచేసుకుంది. బాధితురాలు ఎల్ఐసీ సంస్థలో ఉన్నతోద్యోగినిగా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేశారు. ఇంట్లో ఉంటున్న సమయంలో ఆమెకు ఫోన్ కాల్ వచ్చింది. 'డేటా ప్రొటెక్షన్ ఏజెన్సీ' నుంచి సీనియర్ అధికారినంటూ నిందితుడు పరిచయం చేసుకున్నాడు. ఆమె ఆధార్‌కు లింక్ చేసిన ఫోన్ నెంబర్‌తో అక్రమ లావాదేవీలకు ఉపయోగించినట్లు బెదిరించాడు.తర్వాత ఆమెను జార్జ్ మాథ్యూ అనే మరో వ్యక్తికి కనెక్ట్ చేసి, మనీలాండరింగ్ కేసులో ఆమె పేరు ఉందని చెప్పాడు. నిర్మలా సీతారామన్ నకిలీ సంతకంతో, అధికారిక ముద్ర, సీల్‌తో కూడిన అరెస్ట్ వారెంట్ పంపించారు. ఆమె వయస్సు కారణంగా మినహాయింపు ఇస్తున్నామని, విచారణ కోసం కెమెరా ముందు రావాలని సూచించారు. ధృవీకరణ కోసం కొంత నగదు బదిలీ చేయాలని చెప్పడంతో, ఆమె రూ.99 లక్షలు పంపించారు. చివరికి తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితురాల్ని పోలీసుల్ని ఆశ్రయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

# ధ్వజారోహణం వేడుకకు సిద్ధమవుతున్న అయోధ్య




**లక్నో:** ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రామ భక్తులకు గుడ్ న్యూస్. ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో రామ జన్మభూమి ఆలయంలో 'ధ్వజారోహణం' వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. నవంబర్ 25న జరగనున్న ధ్వజారోహణం వేడుకకు పవిత్ర నగరం ముస్తాబవుతోంది. అయితే అయోధ్య రామ మందిరంలో నవంబర్ 24వ తేదీ సాయంత్రం నుంచి రెండు రోజుల పాటు భక్తులకు దర్శనం నిలిపి వేస్తున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రకటించింది. వివాహ పంచమి సందర్భంగా నవంబర్ 25న జరిగే ధ్వజారోహణ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ మోదీ సహా పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు. నిర్మాణ పనులు, భద్రతా కారణాల దృష్ట్యా అతిథుల సంఖ్యను పరిమితం చేసినప్పటికీ.. ఉత్సవాలను ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ సందర్భంగా నవంబర్ 24వ తేదీ సాయంత్రం నుంచి రెండు రోజుల పాటు భక్తులకు దర్శనం నిలిపివేస్తున్నామని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రకటించింది. నవంబర్ 26న ఉదయం 7 గంటలకు దర్శనాలు పునఃప్రారంభం అవుతాయి. నవంబర్ 25 సీతారాముల వివాహాన్ని జరుపుకునే పండుగ వివాహ పంచమితో సమానమని తెలిపారు. ఈ చారిత్రక ధ్వజారోహణను రాముచంద్రుడు, సీతమ్మల దివ్య వివాహానికి గుర్తుగా ఈ వేడుకను నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా 190 అడుగుల ఎత్తులో త్రిభుజ ఆకారంలోని జెండాను ఎగురవేయనున్నారు. ఈ మహోత్తర కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సహా పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు. ప్రధాని మోదీ ఆలయంలోని ప్రధాన శిఖరంపై కాషాయ జెండాను ఎగురవేస్తారని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధికారులు మంగళవారం తెలిపారు. ఆలయంలోని ఏడు శిఖరాలను కాషాయ జెండాలతో అలంకరించడం ఇదే తొలిసారి అని ఆయన చెప్పారు. ఈ వేడుకకు దాదాపు 6,000 మంది ఆహ్వానిత అతిథులు హాజరవుతారని ఆలయ ట్రస్ట్ కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. ఆలయ ప్రవేశం ఉదయం 8 గంటలకు తెరిచి 9 గంటలకు ముగుస్తుంది, మధ్యాహ్నం 2 గంటలకు కార్యక్రమం ముగుస్తుంది. ఆ రోజు సాధారణ ప్రజలకు సాధారణ దర్శనం నిలిపివేయనున్నారు. 22 అడుగుల 11 అడుగుల కొలతలు కలిగిన ప్రత్యేక కాషాయ జెండాను మన్నికైన పారాచూట్ ఫాబ్రిక్ , పట్టు దారాలను ఉపయోగించి తయారు చేశారు. ప్రధాన శిఖరం పైన అమర్చబడిన 42 అడుగుల స్తంభంపై 360 డిగ్రీల భ్రమణ యంత్రాంగం ద్వారా దీనిని అమర్చుతారు. నగరం అంతటా విస్తృత సన్నాహాలు జరుగుతున్నాయి. సీనియర్ రాష్ట్ర అధికారులు , ఆలయ ట్రస్ట్ సభ్యులు అయోధ్యలో ఉండి, ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రధానమంత్రి కార్యాలయం (PMO), ముఖ్యమంత్రి కార్యాలయం (CMO) కూడా ప్రతి అభివృద్ధిని నిజ సమయంలో పర్యవేక్షిస్తున్నాయి. ఈ కార్యక్రమం ప్రధాన టెలివిజన్ నెట్‌వర్క్‌లు , డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ఆలయ సముదాయం లోపల భక్తుల కోసం 200 అడుగుల LED స్క్రీన్‌ను, ప్రజల వీక్షణ కోసం నగరం అంతటా 30కి పైగా పెద్ద స్క్రీన్‌లు ఉంచబోతున్నారు. పెద్ద సంఖ్యలో అతిథులకు ఆతిథ్యం ఇవ్వడానికి, అయోధ్య , సమీప కరసేవక్‌పురం, రామ సేవక్‌పురం, తీర్థ క్షేత్రపురంలో 1,600 గదులు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. అయోధ్యను కాషాయ జెండాలు, పూల దండలు, లైటింగ్‌తో సర్వాగ సుందరంగా ముస్తాబైంది. పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ నవంబర్ 2125 మధ్య రామకథ పారాయణాలు, భక్తి పాటలు ,ప్రఖ్యాత కళాకారులచే జానపద శాస్త్రీయ ప్రదర్శనలు, ర్యాలీలు లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలుంటాయి. మునిసిపల్ కార్పొరేషన్ రోడ్లను మరమ్మతు చేయడం, ఘాట్‌లకు తిరిగి రంగులు వేయడం మరియు చెట్లను నాటడం వంటి సుందరీకరణ డ్రైవ్‌కు నాయకత్వం వహిస్తోంది. ఇంతలో, రాముడి వివాహాన్ని వర్ణించే రంగురంగుల రామ్ బరాత్ ఊరేగింపులు నవంబర్ 25 సాయంత్రం 4 గంటల తర్వాత అనేక ప్రాంతాలలో జరుగుతాయి.



# రోజుకు మూడు గంటలే నిద్రపోతున్న ది ప్యారడైజ్ టీమ్

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి రా రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాతో బ్లాక్‌బస్టర్ అందించిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఇప్పటికే విడుదలైన అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌లో నాని చెప్పిన పంచ్ డైలాగులు సోషల్ మీడియాలో దుమారం రేపాయి. సాధారణంగా ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా పేరున్న నాని ఇలాంటి మాస్ యాక్షన్ రోల్‌లో కనిపించడం అభిమానుల్లోనే కాకుండా ఇండస్ట్రీ వర్గాల్లోనూ ఆసక్తిని పెంచింది. చిత్రబృందం 2026 మార్చి 26న 'ది ప్యారడైజ్'ను గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తోంది.

అయితే, ఇటీవల షెడ్యూల్ ఆలస్యం, కార్మికుల సమ్మె వంటి కారణాలతో షూటింగ్ కొంత మందగించింది. అయినప్పటికీ డెడ్‌లైన్‌ను అందుకోవడానికి యూనిట్ నిద్రహారాలు మానేసి తీవ్రంగా కష్టపడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులోని ముచ్చింతల్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు చిత్రీకరిస్తున్నారు. సెట్లో నాని, శ్రీకాంత్ ఓదెలతో పాటు మొత్తం టీమ్ రోజుకు కేవలం మూడు గంటలే నిద్రపోతూ, మిగతా సమయాన్ని షూటింగ్‌కి కేటాయిస్తున్నారని సమాచారం. ఈ డెడికేషన్ చూసిన సినీ అభిమానులు "డెడ్‌లైన్ కోసం ఇంతలా కష్టపడుతున్నారా?" అని ఆశ్చర్యపోతున్నారు. సోషల్ మీడియాలో నాని పట్ల ప్రశంసల వర్షం కురుస్తోంది.

ఓటీటీ రైట్స్ విషయానికి వస్తే షూటింగ్ పూర్తికాకముందే భారీ రేటుకు అమ్ముడైన ప్రాజెక్ట్ ఇదేనని ఇండస్ట్రీ టాక్. ఒక ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ ముందుగానే భారీ మొత్తాన్ని చెల్లించి రిలీజ్ షెడ్యూల్ కూడా ఫిక్స్ చేసిందట. 'ది ప్యారడైజ్' గ్లింప్స్‌లో నాని పవర్‌ఫుల్ డైలాగులు, అదిరిపోయే బీజీఎం, స్టైలిష్ ప్రెజెంటేషన్ సినిమాపై హైప్‌ను మరింత పెంచాయి. ఇక ఈ సినిమాలో విలన్ పాత్రలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు నటిస్తున్నారు. చాలా రోజుల తర్వాత విలన్ రోల్‌లో కనిపించబోతున్న ఆయన ప్రెజెన్స్ సినిమా రేంజ్‌ను మరో స్థాయికి తీసుకెళ్తుందని ఫ్యాన్స్ అంటున్నారు. గతంలో 'బుజ్జిగాడు', 'కన్నప్ప' చిత్రాల్లో కీలక పాత్రలు చేసిన మోహన్ బాబు, ఇప్పుడు నానితో తలపడబోతున్నారు. ఈ పాత్ర కోసం ఆయన ప్రత్యేక శిక్షణ తీసుకుని ఫిట్‌గా మారినట్లు తెలుస్తోంది.

కళా దర్శకుడు తోట తరణికి

# ఫ్రాన్స్ దేశపు అత్యున్నత పురస్కారం



ప్రముఖ భారతీయ కళా దర్శకుడు (ఆర్ట్ డైరెక్టర్) తోట తరణికి ఫ్రాన్స్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన 'చెవాలియర్' గౌరవాన్ని ప్రకటించింది. భారతీయ కళారంగంలో, సినీ నిర్మాణ రూపకల్పనలో ఆయన చేసిన అద్భుతమైన కృషికి గాను ఫ్రాన్స్ ప్రభుత్వం ఆయనకు 'చెవాలియర్ డె లా లీజియన్ డి హానర్' పురస్కారాన్ని అందించనుంది. ఈ ప్రతిష్ఠాత్మక గౌరవాన్ని చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్‌లో నవంబర్ 13న ఫ్రెంచ్ రాయబారి ఆయనకు స్వయంగా ప్రదానం చేయనున్నారు. 1978లో 'సొమ్మొకడిది సోకొకడిది'తో ఆర్ట్ డైరెక్టర్‌గా పరిచయమైన తరణి నాలుగు దశాబ్దాలకు పైగా సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేశారు. తెలుగులో 'సాగర సంగమం', 'శివ', 'ఖైదీ నెం. 150', 'కుబేర', 'అతడు', 'హరిహర వీరమల్లు', 'ఘాటి' వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలకు కళా దర్శకుడిగా పని చేశాడు. అలాగే తమిళంలో 'నాయకన్', 'ఇండియన్', 'దశావతారం', 'పొన్నియిన్ సెల్వన్' వంటి గొప్ప చిత్రాలకు కళా దర్శకత్వం వహించి రెండుసార్లు జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. భారత ప్రభుత్వం కూడా 2001లోనే ఆయన సేవలకు గాను పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. ఈ అరుదైన అంతర్జాతీయ గౌరవం దక్కడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ సహా పలువురు సినీ ప్రముఖులు తోట తరణికి అభినందనలు తెలిపారు. సత్యజిత్ రే, శివాజీ గణేశన్, కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్, షారుక్ ఖాన్ వంటి భారతీయ దిగ్గజాలు అందుకున్న జాబితాలో తోట తరణి కూడా చేరడం భారతీయ కళాకారులకు ఎంతో గర్వకారణమని స్టాలిన్ పేర్కొన్నారు.

# నిలకడగా ధర్మేంద్ర ఆరోగ్యం.. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్



ప్రముఖ బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర ఆరోగ్య సమస్యల కారణంగా గత కొన్ని రోజులుగా ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. అయితే ఆయన ఆరోగ్యం మెరుగుపడటంతో బుధవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ధర్మేంద్రకు చికిత్స అందిస్తున్న వైద్యుడు డాక్టర్ ప్రతీత్ సమదానీ ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ .. "ధర్మేంద్ర ఉదయం 7.30 గంటలకు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. కుటుంబం నిర్ణయం మేరకు ఆయనకు ఇంటి వద్దే చికిత్స కొనసాగించనున్నాం" అని పీటీఐకి తెలిపారు. ఇక ధర్మేంద్ర కుటుంబ సభ్యులు కూడా ఆయన ఆరోగ్య పరిస్థితిపై స్పష్టతనిచ్చారు. "ధర్మేంద్ర గారు క్రమంగా కోలుకుంటున్నారు. ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. మీడియా, ప్రజలు ఎటువంటి ఊహాగానాలు లేదా తప్పుడు ప్రచారం చేయకూడదు. మా కుటుంబ ప్రైవసీని గౌరవించాలని మనవి చేస్తున్నాం" అని ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. ధర్మేంద్ర మరణించారనే తప్పుడు ప్రచారంపై కుటుంబ సభ్యులు తీవ్రంగా స్పందించారు. ఆయన భార్య, ప్రముఖ నటి హేమమాలిని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ – "ఇలా తప్పుడు వార్తలు వ్యాప్తి చేయడం క్షమించరానిది. ఇంకా చికిత్స పొందుతూ కోలుకుంటున్న వ్యక్తి గురించి బాధ్యతారహితంగా వార్తలు ప్రసారం చేయడం చాలా దారుణం" అని పేర్కొన్నారు. ఆమె మీడియాను బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కుటుంబ గోప్యతను గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్ కూడా స్పందిస్తూ.."నా తండ్రి ఆరోగ్యం స్థిరంగా ఉంది. ప్రస్తుతం కోలుకుంటున్నారు. తప్పుడు వార్తలను వ్యాప్తి చేయడం బాధాకరం. ఆయన త్వరగా కోలుకోవాలన్న ప్రార్థనలు చేస్తున్న అందరికీ ధన్యవాదాలు" అని తెలిపారు. కాగా, ధర్మేంద్ర సోమవారం రోజు బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరారు. అప్పట్లో ఆయనకు స్వల్ప శ్వాస సమస్య తలెత్తినట్లు సమాచారం. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉందని కుటుంబ వర్గాలు వెల్లడించాయి.

# నటుడు గోవిందాకు అనారోగ్యం.. ఆస్పత్రిలో చికిత్స



బాలీవుడ్ సీనియర్ నటుడు, శివసేన నాయకుడు గోవిందా(61) ఆస్పత్రిలో చేరారు. మంగళవారం రాత్రి ఆయన ఉన్నట్లుండి స్పృహ కోల్పోయారని ఆయన స్నేహితుడు లలిత్ బిందాల్ మీడియాకు తెలిపారు. జుహులోని తన ఇంటికి సమీపంలో ఉన్న క్రిటికేర్ ఆసుపత్రిలో గోవిందా చికిత్స పొందుతున్నారని చెప్పారు. గోవిందాకు చాలా రక్త పరీక్షలు చేయించామని నివేదికల కోసం ఎదురు చూస్తున్నట్లు ఆయన అన్నారు. కానీ, ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని క్లారిటీ ఇచ్చారు. అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

# కుమారిని సవాల్‌గా తీసుకున్నాను!

"తెలుగులో నేను విన్న తొలి స్క్రిప్ట్, ఒప్పుకున్న సినిమా 'కాంత'. అయితే కొన్ని కారణాల వల్ల ఈ మూవీ కాస్త ఆలస్యంగా మొదలైంది. ఆ గ్యాప్‌లో 'మిస్టర్ బచ్చన్, కింగ్‌డమ్' సినిమాలు చేశాను. 'కాంత' నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. పూర్తి స్థాయిలో నటనకి అవకాశం ఉన్న కుమారి పాత్రను ఈ చిత్రంలో చేశాను" అని హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే చెప్పారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే జోడీగా నటించిన చిత్రం 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో రానా, సముద్ర ఖని కీలక పాత్రలు చేశారు.

రానా, దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ– "నాలాంటి కొత్త అమ్మాయికి 'కాంత'లో కుమారిలాంటి పాత్ర దొరకడం అదృష్టం. సవాల్‌గా తీసుకుని ఈ క్యారెక్టర్ చేశాను. ఈ సినిమా కోసం శ్రీదేవి, సావిత్రిగార్ల నటనని స్ఫూర్తిగా తీసుకున్నాను. ఇప్పటివరకు నన్ను కమర్షియల్ నటి అన్నారు. 'కాంత' తర్వాత గొప్ప నటి అంటారని ఆశిస్తున్నా. కుమారి పాత్రని సెల్వరాజ్‌గారు రాసుకున్న విధానం ఆశ్చర్యపరిచింది. నేను నటించిన 'కాంత, ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమాలు ఒకే నెలలో విడుదలవుతుండటం ఎగ్జయిటింగ్‌గా ఉంది. నా వరకు 100 శాతం కష్టపడ్డాను. మంచి ఫలితం దక్కుతుందనే నమక్మకం ఉంది. మంచి కథ కుదిరితే తమిళ్‌లోనూ సినిమా చేస్తాను. అయితే నా తొలిప్రాధాన్యం తెలుగు సినిమాకే. ప్రస్తుతం కొన్ని తెలుగు, హిందీ సినిమాలు చేస్తున్నాను" అని చెప్పారు.





# కొత్త చాప్టర్ మొదలైందన్న సామ్..

హీరోయిన్ సమంత ఫోకస్ అంతా సినిమాల కన్నా బిజినెస్ వైపే ఎక్కువగా ఉంది. మొన్నటికి మొన్న కొత్త పర్‌ఫ్యూమ్ లాంచ్ చేసిన సామ్ ఇప్పుడు మరో నూతన అధ్యాయాన్ని ప్రారంభించింది. న్యూ చాప్టర్ బిగిన్స్ అంటూ 'ట్రూలీ స్మా' అనే క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ బ్రాండ్‌కు సామ్ సహ వ్యవస్థాపకురాలిగా ఉంది. ఈ మేరకు ఓ వీడియో షేర్ చేసింది. ఇది చూసిన అభిమానులు హీరోయిన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## బిజినెస్ ఉమెన్

సమంత యాక్టింగ్‌కే కాదు, లుక్స్‌కు కూడా చాలా మంది ఫిదా అవుతుంటారు. ఎప్పుడూ కొత్త డిజైనరీ డ్రెసెస్ ట్రై చేస్తూ ఉంటుంది. ఇప్పటికే సామ్.. 'సాకీ' పేరుతో బట్టల బిజినెస్ చేస్తోంది. 2020లో ఈ వ్యాపారం ప్రారంభించింది. ఇప్పుడు ఐదేళ్ల తర్వాత ట్రూలీ స్మా అనే క్లాతింగ్ బ్రాండ్‌లో భాగమైంది. ఇవే కాకుండా తను 'ట్రలాలా' అనే నిర్మాణ సంస్థను స్థాపించింది. ఈ బ్యానర్‌లో 'శుభం' అనే సినిమాతో మంచి బోణీ కొట్టింది. ఇదే బ్యానర్‌లో తను హీరోయిన్‌గా మా ఇంటి బంగారం మూవీ చేస్తోంది. ఈ మధ్యే ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com